
6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్: భట్టి

# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక


పాక్ ఆర్మీకంటే బలూచ్ రెబల్స్ దగ్గరే గొప్ప ఆయుధాలు..

సంపుటి : 01 సంచిక : 91 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 05-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From hyderbad (T.G) : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, hyderbad,


# మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలి

## ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తప్పవు

- ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతుండటంపై పవన్ కల్యాణ్ సీరియస్
- ఎక్కువ ధరలకు మద్యం అమ్మడం నిబంధనలకు విరుద్ధమన్న పవన్
- ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



అమరావతి: ఏపీలో పలుచోట్ల వైన్ షాపుల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. అధిక ధరలకు మద్యం అమ్మడం నిబంధనలకు విరుద్ధమని ఆయన అన్నారు. కాకినాడ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు తనకు మిగతా.. 2లో

## శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి ..
## విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం

సిట్ నివేదిక, ఛార్జ్‌షీట్‌లో తేడాలు ఉన్నట్టు గుర్తింపు



అసలు వాస్తవాలు తేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి, అసలు వాస్తవాలను వెలికితీసేందుకు మిగతా.. 2లో


2లో

## 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం
### అనిల్ కుమార్ యాదవ్

- రాష్ట్రంలో ఆటవిక పాలనకు తెరలేపారన్న అనిల్ యాదవ్
- మరో మూడేళ్లు ఆటవిక పాలన భరిస్తామని వ్యాఖ్య
- సీఎం, డిప్యూటీ సీఎం ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారన్న అనిల్

## అమెరికా డీల్‌తో తిరుగులేని ఆధిక్యం!

చైనా, పాకిస్థాన్‌లపై భారత్ 'సర్జికల్ స్ట్రైక్'..


2లో

డ్రాగన్‌కు చుక్కలు.. భారత్‌కు సుంకాల వెసులుబాటు

పాక్, బంగ్లాదేశ్ కంటే తక్కువ పన్నుతో ఇండియా దూకుడు

అమెరికా మార్కెట్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' హవా

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్రం క్లారిటీ

- రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ లేదన్న కేంద్ర ప్రభుత్వం
- అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించేందుకు ససేమిరా
- వెనెజువెలా చమురు కొనుగోలు చేస్తామన్న కేంద్రం



ఢిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, రైతుల ప్రయోజనం అంశంపై భారత ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం జరిగిందని, అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత్ కట్టుబడి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ పోస్టు నేపథ్యంలో విపక్షాల నుంచి విమర్శలు మిగతా.. 2లో

## వాట్సాప్ కు సుప్రీంకోర్టు సీరియస్ వార్నింగ్

వ్యక్తిగత గోప్యత విషయంలో ఆటలొద్దు.. రాజ్యాంగాన్ని ఫాలో కావాల్సిందే


2లో

రూల్స్ అమలు చేయకుంటే దేశంలో నుంచి వెళ్లిపోండి మెటాకు హెచ్చరికలు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై సీఎం చంద్రబాబు స్పందన

- భారత్, అమెరికా మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం
- ప్రధాని మోదీకి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు
- 18 శాతానికి సుంకాల తగ్గింపు గొప్ప నిర్ణయమన్న ముఖ్యమంత్రి
- ఒప్పందంతో దేశ ఎగుమతులకు భారీ ఊతం లభిస్తుందని వ్యాఖ్య
- ఏపీలోని యువత, రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం



అమరావతి: భారత్, అమెరికా మధ్య కుదిరిన కీలక వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని అభివర్ణిస్తూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన మిగతా.. 2లో

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం... ప్రధాని మోదీకి సన్మానం

వాణిజ్య ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను సన్మానం


2లో

ప్రధానిని పార్లమెంటు ఆవరణలో సన్మానించిన ఎన్డీయే ఎంపీలు

'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు

## తెలంగాణ జాతిపితవు నువ్వేలా అవుతావు?..

- కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి నిప్పులు
- ఫోన్ ట్యాపింగ్ విచారణపై సీఎం వ్యాఖ్యలు
- తప్పు చేస్తే విచారణ తప్పదని స్పష్టీకరణ
- మధ్యయుగ రాజుల ధోరణి వద్దని హితవు
- కేసీఆర్ వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి ఎద్దేవా



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఆయన కేసీఆర్‌ను 'తెలంగాణ జాతిపిత' అని పిలుచుకోవడంపై ఘాటుగా స్పందించారు. "దేశం కోసం మిగతా.. 2లో

## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

### వికసిత్ భారత్ 2047 కోసం పెట్టిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి



ఉచిత పథకాల కోసమే బడ్జెట్ అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా.. 2లో

# 'మీ చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోంది'

## తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది

తెలంగాణలో "రిక్రూట్ మెంట్ జీరో"గా మారిపోయింది

2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? జాబ్ క్యాలెండర్ కు పాతర



హైదరాబాద్: మరో గ్యారెంటీ నుంచి సీఎం రేవంత్ రెడ్డి నిసిగ్గుగా ముఖం చాటేసిందని, దీనిపై తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్.. తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోందని ట్వీట్ చేశారు కేటీఆర్. ' తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేది. కేసీఆర్హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి ఫోటోలకు ఫోజు కొట్టిన సీఎం.. ఆ తరువాత మొత్తానికే చేతులెత్తేయడంతోనే తెలంగాణలో "రిక్రూట్ మెంట్ జీరో"గా మారిపోయింది. అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీచేసిన మిగతా.. 2లో


2లో

## నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది

### వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ

- వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో రాజీపడ్డారన్న రాహుల్ గాంధీ
- నెలలుగా నిలిచిపోయిన ఒప్పందం అకస్మాత్తుగా ఎలా ఖరారైందని ప్రశ్న
- అంతా అయ్యాక ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారన్న రాహుల్

# నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది

## వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశాన్ని ట్రంప్‌కు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. వాణిజ్య ఒప్పందం విషయంలో అమెరికాతో రాజీపడ్డారని అన్నారు. ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, ట్రంప్ ఒత్తిడి కారణంగా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారని, అంతా అయ్యాక ఇప్పుడు తన ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారని అన్నారు. కొన్ని నెలలుగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందంపై నిన్న రాత్రి సంతకం చేశారని, అకస్మాత్తుగా ఇది ఎలా ఖరారైందని ఆయన ప్రశ్నించారు. ఆయనపై తీవ్ర ఒత్తిడి ఉండటం వల్లే ఒప్పందం కుదిరిందని అన్నారు. ఎప్ స్టీన్ ఫైల్స్, అమెరికాలో వ్యాపారవేత్త అదానీపై కేసు వంటి వ్యవహారాలు దీనికి కారణమని ఆరోపించారు. ఎప్ స్టీన్ ఫైళ్లలో బయటికి రాని విషయాలు ఇంకా ఎన్నో ఉన్నాయని అన్నారు. రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని మండిపడ్డారు. అంతకుముందు భారత ఆర్మీ మాజీ చీఫ్ నరవణే రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో రెండో రోజూ గందరగోళం కొనసాగింది. ప్రభుత్వం తనను సభలో మాట్లాడనివ్వలేదని రాహుల్ ఆరోపించారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఒక ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదని మండిపడ్డారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం...

# ప్రధాని మోదీకి సన్మానం

ఢిల్లీ: భారత్‌తో ట్రేడ్ డీల్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఎన్డీయే ఎంపీలు సన్మానం చేశారు. ఈ ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను వారు సన్మానం చేశారు. ఈ సన్మానం సమయంలో ఎంపీలు 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. ఈ భేటీ నేపథ్యంలో మొదట మోదీని సన్మానించారు. అనంతరం పార్లమెంటులో ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశనం చేశారు. కాగా, భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి ఇరు దేశాలు అంగీకరించిన విషయం తెలిసిందే. భారత్‌పై ప్రతీకార సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నామని ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై 50 శాతం సుంకం ఉండగా ఇప్పుడు అది 18 శాతానికి తగ్గుతుంది. ఈ 50 శాతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు 25 శాతం అదనపు సుంకం కూడా ఉంది. ఇప్పుడు అదనపు సుంకాలను తొలగిస్తున్నట్లు అమెరికా తెలిపింది.

# అమెరికా డీల్‌తో తిరుగులేని ఆధిక్యం!

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సరికొత్త వాణిజ్య ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక 'బూస్టర్ డోస్' లాంటిదని చెప్పవచ్చు. ఈ ఒప్పందం కేవలం పన్నుల తగ్గింపు మాత్రమే కాదు, ఆసియా ఖండంలోని మన ప్రధాన పోటీదారులైన చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలపై భారత్‌కు భారీ వాణిజ్య ఆధిక్యాన్ని కట్టబెట్టింది. అమెరికా మార్కెట్‌లో ఇప్పటివరకు చైనా ఉత్పత్తులే రాజ్యమేలేవి. కానీ తాజా ఒప్పందం ప్రకారం చైనా వస్తువులపై అమెరికా సుమారు 37 శాతం వరకు సుంకాలు విధిస్తుంటే, భారత వస్తువులపై కేవలం 18 శాతం మాత్రమే విధిస్తోంది. అంటే, అమెరికా మార్కెట్‌లో చైనా వస్తువుల కంటే భారత వస్తువులు చాలా తక్కువ ధరకు లభిస్తాయి. దీనివల్ల అమెరికన్ కంపెనీలు చైనాను వదిలి భారత్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. కేవలం చైనానే కాదు, మన పొరుగున ఉన్న పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలతో పోల్చినా భారత్ మెరుగైన స్థితిలో ఉంది. అమెరికా విధిస్తున్న పన్నుల వివరాలు ఇలా ఉన్నాయి

భారత్: 18 శాతం, పాకిస్థాన్: 19 శాతం, బంగ్లాదేశ్: 20 శాతం, వియత్నాం: 20 శాతం, టెక్స్‌టైల్ (దుస్తులు), లెదర్, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతుల్లో బంగ్లాదేశ్, వియత్నాం మనకు గట్టి పోటీ ఇస్తుంటాయి. ఇప్పుడు వారి కంటే మనకు తక్కువ పన్ను ఉండటంతో, భారత ఎగుమతిదారులు గ్లోబల్ మార్కెట్‌లో తక్కువ ధరకే నాణ్యమైన వస్తువులను అందించగలరు. ఇది మన దేశంలో లక్షలాది మందికి ఉపాధి కల్పించడమే కాకుండా 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి పెద్ద పీట వేయనుంది. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన వెంటనే అమెరికాకు చెందిన దిగ్గజ సంస్థలు 'ఆపిల్', 'టెస్లా' తమ సప్లై చైన్‌ను చైనా నుంచి భారత్‌కు మార్చే ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐఫోన్ తయారీలో భారత్ ఇప్పటికే చైనాను వెనక్కి నెడుతుండగా, ఈ 18 శాతం టారిఫ్ నిర్ణయం ఆ ప్రక్రియను మరింత వేగవంతం చేయనుంది. ఇది భారత ఎగుమతులను ఏడాదికి అదనంగా 20-30 బిలియన్ డాలర్ల మేర పెంచే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వాట్సాప్ కు సుప్రీంకోర్టు సీరియస్ వార్నింగ్

ఢిల్లీ: భారత పౌరుల వ్యక్తిగత గోప్యత విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోమని దేశ అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. దేశంలో వ్యాపారం చేయాలంటే భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిందేనని, రాజ్యాంగ విలువలను, నిబంధనలను పాటించి తీరాలని స్పష్టం చేసింది. రాజ్యాంగ నిబంధనలను పాటించకుంటే దేశం విడిచి వెళ్లాల్సిందేనని వాట్సాప్ మాతృసంస్థ మెటాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు ఈ రోజు జరిగిన విచారణలో వాట్సాప్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనల విషయంలో వాట్సాప్ తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఫైర్ అయింది. వాట్సాప్ యూజర్ల వివరాలను, డేటాను మెటాతో పంచుకునేందుకు వీల్లేదని స్పష్టం చేసింది. డేటా షేరింగ్, మార్కెట్ ఆధిపత్యానికి సంబంధించి గత నెలలో ఎన్సీఎల్టీ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ వాట్సాప్, మెటా, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సహా పలువురు దాఖలు చేసిన అప్పీళ్లపై సుప్రీం విచారణ జరిపింది. ఈ సందర్భంగా వాట్సాప్ పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సీరియస్ వ్యాఖ్యలు చేశారు. 'మీరు మా దేశ పౌరుల గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలో ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేము అనుమతించబోము' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అమెరికా సంస్థ మెటాకు తేల్చిచెప్పారు. భారత చట్టాలను పాటించలేకపోతే దేశం వదిలి వెళ్లాలని సూచించారు. డేటా షేరింగ్ ఉండదని హామీ ఇవ్వాలని, లేదంటే ఈ కేసును కొట్టేస్తామని హెచ్చరించారు. చాట్ ట్రెండ్‌ల ఆధారంగా ప్రకటనలతో సహా వినియోగదారు డేటా ప్రవర్తన, వాణిజ్య దోపిడీ వినియోగదారుల హక్కులను ఉల్లంఘిస్తుందని కోర్టు తెలిపింది. వైద్యులతో ప్రైవేట్ చాట్‌ల తర్వాత వినియోగదారులు ఔషధాల కోసం ప్రకటనలను అందుకున్న సందర్భాలను కూడా గుర్తుచేసింది. ఇది డేటా మానిటైజేషన్ పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

## అనిల్ కుమార్ యాదవ్

అమరావతి: వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతూ కూటమి నేతలు ఆటవిక పాలనకు తెరలేపారని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఏపీని రావణకాష్ఠంగా మార్చారని మండిపడ్డారు. మరో మూడేళ్ల పాటు ఆటవిక పాలనను భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని అన్నారు. కాపు, బీసీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అనిల్ విమర్శించారు. తిరుమల లడ్డూ గురించి దుష్ప్రచారం చేసి అడ్డంగా దొరికేశారని... దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫ్రస్టేషన్ లో ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి నేతలకు దమ్ముంటే పోలీసు వ్యవస్థను పక్కన పెట్టి సవాలు విసరాలని ఛాలెంజ్ చేశారు.

# శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి ..
# విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి, అసలు వాస్తవాలను వెలికితీసేందుకు ప్రత్యేక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంగళవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ సమర్పించిన నివేదిక, కోర్టులో దాఖలు చేసిన ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి అందిన సమాచారం మధ్య తీవ్రమైన తేడాలు ఉన్నట్టు కేబినెట్ గుర్తించింది. సిట్ విచారణలో వెలుగు చూసిన కొన్ని కీలక అంశాలను ఛార్జ్‌షీట్‌లో ఎందుకు చేర్చలేదనే విషయంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ మూడు అంశాల మధ్య ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి, అసలు సూత్రధారులను, వాస్తవాలను నిగ్గు తేల్చేందుకే విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కమిషన్ ద్వారా తిరుమల లడ్డూ పవిత్రతపై భక్తుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. విచారణ కమిషన్ నివేదిక అందిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని కేబినెట్ తెలిపింది.

# మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలి

మొదటి పేజి తరువాయి



ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు తనకు అందాయని చెప్పారు. ఇలాంటి అమ్మకాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పవన్ చెప్పారు. ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించాలని... ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను దోచుకుంటామంటే చూస్తూ ఊరుకోబోమని వార్నింగ్ ఇచ్చారు. మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలని... అధిక ధరలకు మద్యం విక్రయించే దుకాణదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధింత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మద్యం విక్రయాల్లో ఎలాంటి అక్రమాలకు తావు ఉండటానికి వీల్లేదని అన్నారు. ప్రజల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వానికి ప్రధానమని చెప్పారు.

# భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై సీఎం చంద్రబాబు స్పందన

మొదటి పేజి తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా సుంకాలను 18 శాతానికి తగ్గించడం ఒక దూరదృష్టితో కూడిన చర్య అని చంద్రబాబు కొనియాడారు. ఈ నిర్ణయం ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని చంద్రబాబు ప్రశంసించారు. ఈ ఒప్పందం వల్ల దేశ ఎగుమతి సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని, తద్వారా యువతకు, రైతులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువత, రైతులకు కూడా ఇది ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

మొదటి పేజి తరువాయి

2026-27 బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం తీసుకువచ్చిన బడ్జెట్ అన్నారు. ఉచితాలు ప్రవేశపెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని అన్నారు. వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30 లక్షల ఇళ్లు కేటాయించామని, మేడారం జాతరకు కేంద్రం రూ.3.70 కోట్లు కేటాయించిందని అన్నారు. నైనీ బొగ్గు బొగ్గు గనుల వ్యవహారంలో తెలంగాణ మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ తన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుకుందని విమర్శించారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్రం క్లారిటీ

మొదటి పేజి తరువాయి

విపక్షాల నుంచి విమర్శలు వచ్చాయి. దీంతో కేంద్రం స్పందించింది. అమెరికా మన దేశానికి ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు మొదటి నుంచి అంగీకరించడం లేదని స్పష్టం చేసింది. వాణిజ్య ఒప్పందం నేపథ్యంలోనూ అదే విషయాన్ని స్పష్టం చేశామని పేర్కొంది. వెనెజువెలా చమురు కొనుగోలు అంశం పరిశీలలో ఉందని తెలిపింది. ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు మనం వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేయలేదని, ఇప్పుడు వాటిని ఎత్తివేశారని పేర్కొన్నారు. చమురు కొనుగోలు చేస్తామన్నారు. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులు చాలా తక్కువకు వస్తాయి. వాటిపై సుంకాలు తగ్గిస్తే మన దేశంలో రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇంతకాలం వాణిజ్య చర్చల ప్రతిష్ఠంభనకు ఇది ప్రధాన కారణం. మన రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి వాణిజ్యం ఒప్పందం కోసం కేంద్రం ఆసక్తి చూపలేదు. ఇప్పుడు వాణిజ్య ఒప్పందం కుదరడంతో వస్తున్న విమర్శలకు కేంద్రం స్పష్టతనిచ్చింది.

# తెలంగాణ జాతిపితవు నువ్వెలా అవుతావు?..

మొదటి పేజి తరువాయి

"దేశం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీని జాతిపిత అంటాం. పదవుల కోసం ఆస్తులు కూడబెట్టుకున్న మీరు తెలంగాణ జాతిపిత ఎలా అవుతారు?" అని రేవంత్ ప్రశ్నించారు. పోలీసు నోటీసులు ఇస్తే అది తెలంగాణ సమాజానికే అవమానం అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అంబేద్కర్ చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ప్రొఫెసర్ కోదండరాం లాంటి వారిని తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేసిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. "మేము మీ ఇంటి తలుపులు బద్దలు కొట్టలేదు కదా? గౌరవంగా నోటీసులు ఇచ్చి విచారణకు రమ్మన్నాం. మధ్యయుగ చక్రవర్తుల్లా తాము అనుభవించే కష్టాన్ని రాజ్యం కష్టంగా చిత్రీకరించే ప్రయత్నం చేయకండి.. ఆ రాజుల కాలం ఎప్పుడో పోయింది" అని ఎద్దేవా చేశారు. వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్న వారు ఉద్యమకారులు అని పిలుచుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో 'వన్ నేషన్, వన్ పార్టీ' దిశగా ప్రధాని మోదీ అడుగులు వేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కమ్యూనిస్టు నేతలకు ఆయన పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డికి రావి నారాయణరెడ్డి అవార్డు అందజేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై విపక్షాల ఫైర్

ఢిల్లీ: భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. దేశ సార్వభౌమాధికారం, ప్రభుత్వ పారదర్శకత, రైతుల ప్రయోజనాలు, ఇంధన భద్రత వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారత ప్రభుత్వం బదులుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటనలు చేయడంపై కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ఒప్పందం వల్ల అమెరికాకే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని వారు ఆరోపించారు. ఈ ఒప్పందంపై సంతోషించాల్సింది ఏమీ లేదని కాంగ్రెస్ ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ అన్నారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "గతంలో 3-4 శాతంగా ఉన్న టారిఫ్‌ను ఇప్పుడు 18 శాతానికి తగ్గించామని సంబరపడటం ఆశ్చర్యంగా ఉంది. మన దేశానికి సంబంధించిన వాణిజ్య ఒప్పందాల గురించి ట్రంప్ చెప్పడమేంటి? మనం ఇంకా సార్వభౌమ దేశం కాదా? ఏ దేశం నుంచి చమురు కొనాలి, ఎవరితో వ్యాపారం చేయాలో అమెరికా నిర్ణయిస్తుందా? ప్రధాని బదులు ట్రంప్ నుంచి ఇలాంటి కీలక సమాచారం రావడం దేశానికి మంచి సంకేతం కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా తన ప్రయోజనాలు లేకుండా ఏ ఒప్పందమూ చేసుకోదని, దీని వెనుక కచ్చితంగా రహస్య ఎజెండా ఉందని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ ఆరోపించారు. "అమెరికా చాలా తెలివైన వ్యాపారి. ఆయుధాల కొనుగోలు లేదా కొన్ని మార్గాల నుంచి చమురు కొనవద్దనే ఒత్తిడి వంటివి దీని వెనుక ఉండొచ్చు. వారు బహిరంగంగా ఒప్పుకోరు కానీ, కచ్చితంగా ఏదో దాగి ఉంది" అని ఆయన అన్నారు. మరో కాంగ్రెస్ ఎంపీ జేబీ మాథర్ మాట్లాడుతూ, "వాణిజ్య ఒప్పందం అయినా, మరో ప్రకటనైనా అన్నీ ట్రంపే చేస్తున్నారు. భారత్ అమెరికాకు లొంగిపోయిందా? ఈ ఒప్పందం చుట్టూ ఎన్నో అనుమానాలు అలుముకున్నాయి. వ్యవసాయ ఒప్పందాలు, రైతుల హక్కుల సంగతేంటి? రష్యా నుంచి కాకుండా వెనిజులా, అమెరికా నుంచి చమురు కొనాలనే ఒత్తిడి నిజమేనా? వీటన్నింటిపై స్పష్టత రావాలి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ప్రభుత్వం సభలో దీనిపై చర్చకు సిద్ధపడాలి" అని డిమాండ్ చేశారు. రష్యాతో భారత్‌కు ఉన్న దీర్ఘకాల సంబంధాలను దెబ్బతీసేలా అమెరికా ఒత్తిడి చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ ఉజ్వల్ రామన్ సింగ్ ఆరోపించారు. తక్కువ ధరకు వస్తున్న రష్యా చమురును కాదని, ఎక్కువ ధరకు వెనిజులా నుంచి కొనాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ తర్వాత సోమవారం ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భారత వస్తువులపై అమెరికా సుంకాలను 18 శాతానికి తగ్గించగా, అమెరికా ఉత్పత్తులపై భారత్ కొన్ని వాణిజ్య అడ్డంకులను సడలించింది. ఈ ఒప్పందంతో భారత ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రభుత్వం చెబుతుండగా, దీనిపై పార్లమెంటులో పూర్తి వివరాలతో కూడిన ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి.

## తనపై కేసు పెట్టిన తర్వాత విడదల రజని స్పందన

అమరావతి: మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజనిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసు నమోదైన తర్వాత రజని మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని... ఆ విషయంలో క్షమాపణ చెప్పాలని వైసీపీ అడుగుతున్నందున చంద్రబాబు హింసను రాజేస్తున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబు, జోగి రమేశ్ పై ఒక ప్లాన్ ప్రకారమే దాడి చేస్తున్నారని విమర్శించారు. అంబటి రాంబాబు ఇంటి మీదకు మళ్లీ వస్తాం... మళ్లీ కొడతామని ఎమ్మెల్యే మాధవి అంటున్నారని రజని మండిపడ్డారు. అసలు మీ పార్టీలో మీ పరిస్థితి ఏమిటో చూసుకోవాలని అన్నారు. అంబటి రాంబాబుకు సినిమా చూపిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వార్నింగ్ ఇస్తున్నారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడకు వెళుతోందని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ చెప్పిందని తెలిపారు. చంద్రబాబుకు మంచి బుద్ధి ఇవ్వాలని పూజలు చేసేందుకు వెళితే... తనపై, తన అనుచరులపై ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు దాడి చేయించారని రజని ఆరోపించారు. తమపై దాడి చేసి, తమపైనే కేసులు పెట్టించారని దుయ్యబట్టారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ... చట్టాలను చంద్రబాబు చేతిలోకి తీసుకున్నారని విమర్శించారు. వైసీపీ నేతల ఇళ్లపై దాడి చేస్తున్నారని... మహిళలపై కూడా దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ మహిళ అయిన తనపై అనేక సార్లు దాడులు చేశారని రజని మండిపడ్డారు. మాజీ మంత్రి అయిన తన పరిస్థితి ఇలా ఉంటే... సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని అన్నారు.

# హైస్పీడ్ హబ్.. 'ట్రయాంగిల్ డైమండ్'

హైదరాబాద్: నేలపై విమానాలు దూసుకెళ్తున్నాయా.. అనుకునేంత హైస్పీడ్‌తో నడిచే రైళ్లు హైదరాబాద్ నుంచి రాకపోకలు సాగించనున్నాయి. వేగం గంటకు సుమారు 350 కి.మీ. ఉండనుంది. మహానగర కీర్తికిరీటంలో మరో కలికితురాయిగా 'ట్రయాంగిల్ డైమండ్' వచ్చి చేరనుంది. నగరం నుంచి చెన్నై, బెంగళూర్, పుణెలకు హైస్పీడ్ రైల్ కనెక్టివిటీ అందుబాటులోకి రానుంది. ఈ మూడు కారిడార్‌లను కలిపేవిధంగా దక్షిణ మధ్య రైల్వే భారీ టెర్మినల్‌ను నిర్మించనుంది. రాష్ట్ర ప్రభుత్వం స్థలమిస్తే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోగానీ, ఫ్యూచర్ సిటీలోగానీ టెర్మినల్ రూపుదాల్చనుంది. పుణె నుంచి ముంబై వరకు కూడా హైస్పీడ్ కారిడార్ విస్తరించనున్న దృష్ట్యా హైదరాబాద్ నుంచి పుణె మీదుగా ముంబైకి రాకపోకలకు అవకాశం లభించనుంది. ఈ డైమండ్ ట్రయాంగిల్ కారిడార్‌లు దక్షిణాది రాష్ట్రాల మధ్య మరింత సమన్వయానికి దోహదం చేస్తాయి. ఫలితంగా విద్య, వైద్య, పర్యాటక రంగాల్లో అభివృద్ధికి అవకాశం లభిస్తుంది.

ఎయిర్‌పోర్టును తలపించేలా..

ఎయిర్‌పోర్టు తరహాలోనే హైస్పీడ్ రైల్వే టెర్మినల్ నిర్మించనున్నట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను కూడా విమానాశ్రయం తరహాలోనే పునరాభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. అంతకంటే అత్యాధునిక సాంకేతిక హంగులతో హైస్పీడ్ రైల్ టెర్మినల్ నిర్మించనున్నారు. దీనికోసం ఎన్ని వందల ఎకరాల భూమి అవసరమవుతుందనే అంశంతోపాటు విధివిధానాలపై త్వరలో కసరత్తు చేపట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి హైస్పీడ్ రైల్వే టెర్మినల్ అందుబాటులో ఉంటే ప్రయాణికులకు రెండు రకాల ప్రయాణ సదుపాయాలు సమాంతరంగా లభించే అవకాశం ఉంటుంది.

### రెండున్నర గంటల్లో ముంబైకి..

కారిడార్‌ల సామర్థ్యం గరిష్టంగా 350 కి.మీ. వరకు ఉన్నప్పటికీ హాల్టింగ్ స్టేషన్‌లు, మలుపులు, తదితర సాంకేతిక అవసరాల దృష్ట్యా రైళ్ల వేగం కొంతవరకు తగ్గనుంది. ఇప్పుడు హైదరాబాద్ నుంచి చెన్నైకి 12 నుంచి 13 గంటల సమయం పడుతుండగా హైస్పీడ్ రైల్‌లో 2.55 గంటల్లో చేరుకోవచ్చు. బెంగళూరుకు 2 గంటలు, పుణెకు 1.55 గంటల్లో చేరుకొనే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నుంచి పుణె మీదుగా ముంబైకి హైస్పీడ్ రైలులో రెండున్నర గంటల్లో చేరుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ప్రతిరోజు 5 వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు. చెన్నై, ముంబైకి కూడా రోజుకు సుమారు 2,500 నుంచి 3 వేలకుపైగా మంది రాకపోకలు సాగిస్తున్నట్లు అంచనా. బస్సులు, విమానాలు, సొంత వాహనాల్లో వెళ్లేవారిని కలిపితే ఈ సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ప్రస్తుతం రైళ్లు, విమానాల్లో ఎక్కువగా ప్రయాణించేవారు భవిష్యత్తులో హైస్పీడ్ రైళ్లను ఎంపిక చేసుకొనే అవకాశం ఉంటుంది.

పునరాభివృద్ధికి మరో ఏడాది...

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టు పూర్తయ్యేందుకు మరో ఏడాది పట్టనుంది. వచ్చే మార్చి నాటికి స్టేషన్ పదో నెంబర్ వైపు పనులు పూర్తవుతాయని, ఒకటో నెంబర్ వైపు పూర్తి చేసేందుకు మరింత సమయం పడుతుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సుమారు రూ.750 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులు చేట్టిన సంగతి తెలిసిందే. నగరంలో ఎంఎంటీఎస్ సర్వీసులను త్వరలోనే క్రమబద్ధీకరించనున్నట్లు జీఎం పేర్కొన్నారు. ప్రయాణికులకు పారదర్శకమైన సదుపాయం లభించేవిధంగా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.

# లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత... 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో 8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ ఛైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు. "ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు. అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. "మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు" అని మండిపడ్డారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. విపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం మధ్యే సస్పెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. టీడీపీ ఎంపీ జి.ఎం. హరీశ్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ, సభలో నిరసనల హోరు తగ్గకపోవడంతో ప్రసంగం కొనసాగలేదు.

## 'మీ చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోంది'

మొదటి పేజి తరువాయి

తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోందని ట్వీట్ చేశారు కేటీఆర్. ' తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేది. కేసీఆర్హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి ఫోటోలకు ఫోజు కొట్టిన సీఎం.. ఆ తరువాత మొత్తానికే చేతులెత్తేయడంతోనే తెలంగాణలో "రిక్రూట్ మెంట్ జీరో"గా మారిపోయింది. అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై పనిగట్టుకుని రేవంత్ చల్లిన బురద అంతా అబద్ధాలతో అందలం ఎక్కడానికేనని అందరికీ అర్థమైపోయింది. పట్టుమని పదివేల కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వని చేతకాని దద్దమ్మ పాలన చూసి నిరుద్యోగులే కాదు, వారి తల్లిదండ్రులు కూడా దుమ్మెత్తి పోస్తున్నారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును నిత్యం తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉంది. రెండు లక్షల ఉద్యోగాల హామీపై నాలుక మడతేసినంత మాత్రాన నాలుగు కోట్ల ప్రజలు ఊరుకుంటారని, ముఖ్యమంత్రి చేసిన మోసాన్ని మరిచిపోతారని అనుకుంటే అది పొరపాటే. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా, పొర్లుదండాలు పెట్టినా క్షమించే ప్రసక్తే లేదు. మేధావుల ముసుగు వేసుకుని మాయమాటలతో మభ్యపెట్టిన గొంతులన్నీ గత రెండేళ్లనుంచి మూగబోయినంత మాత్రాన మీరు చేసిన పాపం ఊరికేపోదు.మెగా డీఎస్సీ పేరిట దగా, నిరుద్యోగ భృతి పేరిట చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్ నగర్ చౌరస్తా వరకూ ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నాడు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారు. కేసీఆర్ గారి పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారు.

### కేటీఆర్ : 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? జాబ్ క్యాలెండర్ కు పాతర

సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ దిక్కులేకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని, 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తాం' అని కేటీఆర్ తెలిపారు.

## బాబు ఆటవిక పాలన.. గుంటూరుకు వైఎస్ జగన్

తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేడు ఫిబ్రవరి 04, బుధవారం గుంటూరులో పర్యటించనున్నారు. టీడీపీ గూండాల చేతిలో దాడితో భయభ్రాంతులకు గురైన సీనియర్‌నేత, మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చనున్నారు. టీడీపీ గూండాలు అంబటి నివాసంపై దాడి చేసి.. ఆయన్ని, కుటుంబ సభ్యులను హత్య చేయాలని ప్రయత్నించిన సంగతి తెలిసిందే. గుంటూరులో ఇటీవల రాజకీయ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. తిరుపతి లడ్డూ ప్రచార నేపథ్యంలో టీడీపీ దుష్ప్రచారానికి దిగడం.. దానిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అంబటి రాంబాబుపై కర్రలతో దాడికి యత్నం.. ఆ క్రమంలో చోటుచేసుకున్న వాగ్వాదాలు.. చివరకు అంబటి ఇంటిపై టీడీపీ గూండాలు దాడికి ప్రయత్నించడం తెలిసిందే. ఆ సమయంలో అంబటితో వైఎస్ జగన్ మాట్లాడారు కూడా. అయితే.. ఆ తర్వాతే అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. రాత్రిపూట పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేయగా.. సీఎంను దుర్భాషలాడారన్న కేసులో మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించడంతో రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. అయితే.. ఈ సంఘటనతో చంద్రబాబు ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అంబటి, ఆయన కుటుంబ సభ్యులపై జరిగిందని దాడి కాదని.. హత్యాయత్నమేనన్న అభిప్రాయం వ్యక్తమైంది. అదే సమయంలో మరో మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపైనా పెట్రోల్ బాంబ్ దాడి జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో బాధిత కుటుంబాలకు పరామర్శించి ధైర్యం చెప్పాలని వైఎస్ జగన్ నిర్ణయించుకున్నారు. బుధవారం అంబటి రాంబాబు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించనున్నారు. దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి.. కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. అలాగే.. శుక్రవారం జోగి రమేష్ కుటుంబాన్ని కలిసి పరామర్శించనున్నారు. అంబటి, జోగితో పాటు టీడీపీ రౌడీ మూకల చేతుల్లో దాడులకు గురైన పార్టీ నేతలు విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడులతో వైఎస్ జగన్ ఇప్పటికే ఫోన్‌లో మాట్లాడి.. ధైర్యం చెప్పిన సంగతి తెలిసిందే.

అఖండ భూమి

గురువారం 05-02-2026

## ఫ్యామిలీ సర్వేను పక్కాగా నిర్వహించాలి,ఎంపీడీఓ ఎ రాజు.





**ఆలమూరు, ఫిబ్రవరి 4(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఎ. రాజు మండలంలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో భాగంగా మండలపరిధిలో జొన్నాడ,చొప్పెల్ల గ్రామాల్లో బుధవారం ఆయన ప్రభుత్వ ప్రతిష్టాత్మక యూనిఫైడ్ ఫ్యామిలీ మరియు వ్యక్తిగత సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఇంటింటికి వెళ్లి సిబ్బంది నమోదు చేస్తున్న వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వేలో ప్రతి ఒక్కరి సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రజలు ఎటువంటి భయం లేకుండా ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం తమ వివరాలు అందించాలని, డేటా నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు జాగ్రత్త వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఆలమూరు గ్రామములోని బస్ స్టాండ్ వద్దగల భవిత మనోవికాస పాఠశాలలో పిల్లల సౌకర్యార్థం మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించి, రూపుదిద్దుకొంటున్న ఆధునిక బాత్రూమ్స్ నిర్మాణం, స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం వంటి మౌలిక వసతులు పర్యవేక్షించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మెరుగైన వసతులు కల్పించడం మన బాధ్యత అని పేర్కొన్న ఎంపీడీఓ, నిధులను సద్వినియోగం చేస్తూ పాఠశాల రూపురేఖలు మార్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## పెండ్లింగు లో గల ఇండ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా హౌసింగ్ ఈఈ ఎన్ శ్రీనివాసరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** మార్చి 31వ తేదీ నాటికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పిఎంఎవై క్రింద మంజూరైన గృహాలను శత శాతం పూర్తి చేయాలని అనకాపల్లి జిల్లా హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు బుధవారం బుధవారం నాతవరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ శాఖ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 478 ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలు ఇంకా పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు వీటిని నిర్నేత గడుగులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేయాలని సూచించారు ప్రతి గ్రామంలో గ్రహ నిర్మాణ పురోగతిని రోజువారి పర్యవేక్షించాలని లబ్ధిదారులతో సమన్వయం పెంచుకొని పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా పనిచేయాలని హితవు పలికారు సమావేశంలో ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ మండల పరిషత్ ఏవో పార్థసారథి హౌసింగ్ డిపార్ట్మెంట్ తదితర అధికారులు పాల్గొన్నారు

## టి.బూరుబందలో డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాల పరిశీలనకు గ్రామసభ



**రంపచోడవరం, ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలోని టి.బూరుబంద గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాల పరిశీలన, లోపాల సవరణ లక్ష్యంగా గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభను వి.ఆర్.ఓ పి.రవిచంద్ర సర్వేర్ హోమాపతి పర్యవేక్షణలో, రెవెన్యూ శాఖ సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేశారు. భూముల యాజమాన్య హక్కుల నమోదు ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయడం, రైతులకు సరైన పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించడం ఈ గ్రామసభ ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు, పట్టాదారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాలలో పేర్ల తప్పులు, సర్వే నంబర్లు, విస్తీర్ణంలో తేడాలు, వారసత్వ మార్పులు వంటి అంశాలపై రైతులు తమ అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందిన అభ్యంతరాలను అక్కడికక్కడే నమోదు చేసి, అవసరమైన ఆధారాలు సమర్పించాల్సిందిగా రెవెన్యూ అధికారులు సూచించారు. గ్రామసభలో సర్వే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిజమైన హక్కుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాస్ పుస్తకాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. రైతుల భూమి హక్కులు సురక్షితంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియ చేపట్టినట్లు వారు వివరించారు. ఇలాంటి గ్రామసభల ద్వారా భూ సంబంధిత సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామస్థుల సహకారంతో డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాల సవరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని రెవెన్యూ శాఖ అధికారులు తెలిపారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం




**శ్రీశైలం అక్కడ భూమి న్యూస్ ఫిబ్రవరి,4:** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి జయమ్మ లోకమూర్తి, దావణగేరి, కర్ణాటక రాష్ట్రం వారు రూ. 1,00,116/-లను అందజేశారు.ఈ మొత్తాన్ని పర్యవేక్షకులుటి హిమబిందు,యం.మల్లికార్జునలకు అందజేయడం జరిగింది.దాతకుతగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమములో పర్యవేక్షకులుపి.దేవిక కూడా ఉన్నారు.

## మన నీరు - మన భవిష్యత్తు సమావేశానికి సాగునీటి సంఘాల అధ్యక్షులకు ఆహ్వానం.



**ఆలమూరు, ఫిబ్రవరి 4(అఖండ భూమి న్యూస్):**ఈరోజు 5న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మన నీరు - మన భవిష్యత్తు"లో సాగునీటి సంఘాల పాత్ర పై అమరావతి లో హైకోర్టు దగ్గర పెరేడ్ గ్రౌండ్స్ లో జరగనున్న సమావేశానికి నీటి సంఘాల అధ్యక్షులకు ఆహ్వానం అందిందని మండలంలోని చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి తెలిపారు. ఈ మేరకు మంగళవారం పెదపళ్ళ ఆయన నివాసం వద్ద ఆహ్వాన పత్రికను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో మన నీరు, మన భవిష్యత్తుపై సమావేశం జరుగుతుందన్నారు. అందుకు రాష్ట్ర నలుమూలల నుంచి నీటి సంఘాల అధ్యక్షులకు ప్రత్యేక ఆహ్వానాలు అందుతున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశానికి హాజరై రైతుల అవసరాలు, కాలువ గట్ల పటిష్టతకు చర్యలు, ఇంతవరకు జరిగిన పనులకు విడుదల కానీ నిధుల పైన సమావేశంలో మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు.

# క్యాన్సర్ నివారణపై విద్యార్థులకు అవగాహన





**గోకవరం మండలంలోని ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. తిరన్, డా. నిఖితతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్. ఎస్తేర్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్‌కు సంబంధించిన వీడియోలు, ఫ్లిప్ చార్ట్స్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీ ద్వారా క్యాన్సర్ లక్షణాలు, నివారణ మార్గాలు, ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అధిక సంఖ్యలో కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. అయితే వీటిలో చాలావరకు కేసులు ఆలస్యంగా గుర్తించబడటంతో రేడియేషన్, కీమోథెరపీ వంటి క్లిష్టమైన చికిత్సలు అవసరం అవుతున్నాయని, కొన్ని సందర్భాల్లో పూర్తిగా నయం కాని స్థితికి చేరుకోవడంతో మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా రోగులతో పాటు వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక భారం, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు ప్రధాన పరిష్కారం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడం, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడమేనని వైద్యులు స్పష్టం చేశారు. రక్తపోటు, మధుమేహ పరీక్షలను ఎంత ముఖ్యంగా భావిస్తామో, అదే విధంగా క్యాన్సర్‌పై కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని సాధారణ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి, సరైన వైద్యం పొందడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గుట్కా నమలడం, మద్యం సేవించడం, సిగరెట్ కాల్చడం వంటి అలవాట్లు ఆరోగ్యానికి హానికరమని, ఇవి క్యాన్సర్‌కు దారితీయవచ్చని హెచ్చరించారు. క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే సరైన ఆహారపు అలవాట్లు, పౌష్టికాహారం, నిత్య వ్యాయామం అత్యవసరమని తెలిపారు. మండలవ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని ర్యాలీలు, వివిధ పోటీలు, అవగాహనా శిబిరాలు, వీడియో ప్రదర్శనలు, ఫ్లిప్ చార్ట్స్, పాంప్లెట్ల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పీలు రమ్య, అనూష, ఎ.ఎన్.ఎం. ప్రభావతి, ఎ.పి.హెచ్.ఎ. పవన్, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈనెల 12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



సిపిఐఎం(ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి" తోట జీవన "కార్మిక కోడ్లను తిరస్కరించాలని, వీబీ-గ్రామ్ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన చేపట్టనున్న అఖిల భారత స్వాత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న పిలుపునిచ్చారు. బుధవారం జియమ్మ వలస తాహిసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన భవన నిర్మాణ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జీవన్న మాట్లాడుతూ,,, మోదీ ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్ లను అమలు చేయడానికి పూర్తిగా సిద్ధమైందని, నవంబర్ 21న నోటిఫికేషన్ జారీ చేసి వాటిని అమలు చేయడానికి అవసరమైన కేంద్ర నిబంధనలను ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు. 2026 ఏప్రిల్ 1 నుంచి నాలుగు కార్మిక కోడ్లు అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ కోడ్లు కార్మికులకు మేలు చేస్తాయనే తప్పుడు ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ, నిజాన్ని దాచిపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కోడ్ వల్ల కార్మికులకు భారీ నష్టం జరుగుతుందన్నారు. దేశం తీవ్రమైన నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్న సమయంలో ఈ కొత్త చట్టం తీసుకురావడం బాధాకరమన్నారు. ఉపాధిహామీలో మహాత్మగాంధీ పేరును తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త చట్టాలను, బిల్లులను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై జరుపుతున్న ఈ సమగ్ర దాడులకు ప్రతిస్పందనగా ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా అఖిల భారత సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, ఈ సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యవర్గ సభ్యులు కమిటీ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, మండంగి సింహాచలం దామోదరరావు, నాయకులు పిల్లా రామారావు, మండంగి సుబ్బన్న, భవన నిర్మాణ కార్మికులు మహేష్, తిరుపతి, నాయుడు, గంగునాయుడు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డూ విషయంపై వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి నాగిరెడ్డి, గొల్లపల్లి డేవిడ్ రాజు కొత్తపేట డిఎస్పీకి ఫిర్యాదు






**ఆలమూరు, ఫిబ్రవరి 4(అఖండ భూమి న్యూస్):**తిరుపతి లడ్డూ విషయంలో సీబీఐ సిట్ తీర్పు వచ్చిన నేపథ్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం కొత్తపేట డిఎస్పీ కి ఫిర్యాదు చేశారు.రాష్ట్రంలో రాజ్యాంగ పాలన పూర్తిగా విఫలమైందని కొత్తపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. టీటీడీ లడ్డూలో నెయ్యి కల్తీ అంశంపై సిట్ చార్జిషీట్ విడుదల చేసినా దానికి విరుద్ధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డి ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ప్రజల్లో కుల, మత విద్వే షాలు రెచ్చగొట్టడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం, కూటమి నాయకులు వ్యవహరిస్తున్న తప్పుడు విధానాలపై తగు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సీపీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల వైఎస్సార్ సీపీ ప్రతినిధులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో కొత్తపేటలో డీఎస్పీ సుంకర మురళీమోహన్ కు వినతి పత్రం సమర్పించారు. శాంతిభద్రతలకు భంగం కలిగేలా ఫ్లెక్సీలు పెట్టి, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు విలేకరులతో మాట్లా డుతూ తిరుమల శ్రీవారి ప్రసాదానికి వాడే నెయ్యిలో గొడ్డుకొవ్వు, పంది కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను చంద్రబాబు అండ్ కో గాయపరిచారన్నారు. చంద్రబాబు ఏపి ని జంగిల్ రాజ్ గా మార్చారని వైసీపీ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, ఎంపీపీలు మార్గని గంగాధర్,తోరాటి లక్ష్మణరావు,జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, వైయస్సార్సీపి రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శి సాకా ప్రసన్నకుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముసునూరి వెంకటేశ్వరరావు, వైయస్సార్సీపి కొత్తపేట మండలాధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు,వైయస్సార్సీపి ఆలమూరు మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు,వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవాని,ఏఎంసి మాజీ చైర్మన్ యనమదల నాగేశ్వరావు,చల్లా నానాజీ, ఎలుగుబంటి బూరయ్య,షరీఫ్, శ్రీపతి వీర్రాజు, వెత్సా శ్రీనివాసు,ఎరుకొండ గణేష్, లంకే వెంకటరెడ్డి,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్, గొల్లపల్లి కిరణ్, నేతల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు ఏటుగట్టుపై పేకాట రాయుళ్ల అరెస్ట్, రూ.11,320/లు నగదు స్వాధీనం,ఎస్ఐ జి నరేష్.



ఆలమూరు, ఫిబ్రవరి 4(అఖండ భూమి న్యూస్):డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట నియోజక వర్గం,ఆలమూరు మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఆలమూరు యానాం ఏటుగట్టు ప్రాంతంలో కనకదుర్గమ్మ ఆలయం వద్ద కొందరు వ్యక్తులు రహస్యంగా జూదం (పేకాట) ఆడుతున్నారని ఆలమూరు ఎస్ఐ నరేష్ కు నమ్మదగిన సమాచారం అందింది. ఈ మేరకు ఎస్ఐ తన సిబ్బందితో కలిసి మంగళవారం ఆ ప్రదేశంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.?పోలీసుల రాకను గమనించిన జూదరులు పరారయ్యే ప్రయత్నం చేయగా, అప్రమత్తమైన పోలీసులు ఆరుగురు వ్యక్తులను చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.11,320/లు నగదుతో పాటు పేకాట సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన ఆరుగురు నిందితులపై ఏపీ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1) కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలమూరు మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా లేదా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా జూదం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక పనులు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## బూసి ఝాన్సీ రాణి జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు





**ఆలమూరు, ఫిబ్రవరి 4(అఖండ భూమి న్యూస్):**కాకినాడ సత్యం స్టడీ సర్కిల్ డైరెక్టర్ బూసి విద్యాసాగర్ సతీమణి స్వర్గీయ ఝాన్సీ రాణి 2వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆలమూరు మండలంలోని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా పినపళ్ళ గ్రామంలో బూసి విద్యాసాగర్ స్వగృహం నందు నిర్వహించిన సంతాప సభలో ఝాన్సీ రాణి చిత్రపటానికి బూసి విద్యాసాగర్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గత నెల 24వ తేదీన పినపళ్ళ గ్రామంలో ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్, అడ్వకేట్, ఆలమూరు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బూసి విద్యా ప్రసన్న, వెర్రియ్య దంపతుల సారథ్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించారు. దానిలో భాగంగా గుర్తించిన సుమారు 78 మంది రోగులకు ఉచిత కళ్ళజోళ్ళు అందజేశారు. అలాగే అదే గ్రామంలో సుమారు 20 మంది పేదలకు నూతన వస్త్రాలను అందజేశారు. అదేవిధంగా ఆలమూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఝాన్సీ రాణి కుటుంబ సభ్యులను అభినందించి వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్, ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి రామయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ వక్కపట్ల లచ్చిబాబు, ఉపసర్పంచ్ యనమదల రాణి శ్రీనివాసు, కొత్తూరి సాయి, మాజీ జడ్పీటీసీ రామానుజుల శేషగిరి రావు, వెత్సా నానాజీ,తోట వెంకటేశ్వర్లు, గరగ నాగేశ్వరరావు పాలింగి వెంకటేశ్వర్లు, జంగం రామారావు, లలిత కుమార్, ఎడ్ల మధు, జల్లి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లో చేరిన 20 కుటుంబాలు...



**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ప్యాపిలి మండలంలో భారతీయ జనతా పార్టీ లో సుమారు 20 కుటుంబాలు పైగా యువత బిజెపి పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ బిజెపి ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్ ప్యాపిలి మండల అధ్యక్షులు దామోదరనాయుడు బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సిలివేరి వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కేసి మద్దిలేటి బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య బిజెపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పాకుల విజయభాస్కర్ బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు బిజెపిలో జాయిన్ అయినా పూజారి శివ కేశవ్ వారితో పాటు 20 మంది కుటుంబాలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది

## ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పదవీ విరమణ అభినందన సభ.




**జి.మాడుగుల, ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం సింగర్భ పంచాయతీ పరిధిలోని చేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేశీది నరసింగరావు ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా బుధవారం అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు సంయుక్తంగా ఏర్పాటు చేసి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బాబురావు మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయుడిగా నరసింగరావు విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయం అని, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని, పాఠశాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపట్టారని వక్తలు పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన నరసింగరావును పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవాకాలంలో సహకరించిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంఘం నాయకులు సూర్యనారాయణ, రామారావు, గంగన్నపడాల్, రాజు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఎంపిటిసి సభ్యురాలు లక్ష్మి, పెద్దబ్బాయి, రాజేశ్వరి, శ్రీహరి, చంద్రమోహన్, మహేష్, రామానందం, సత్యనారాయణ, రాజుపడల్ విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాల్లో విద్యుత్ ప్రభలే ప్రధానాకర్షణ : ప్రత్తిపాటి

కోటప్పకొండ దిగువన 'రియల్' వెంచర్లు ఉంటే విద్యుత్ ప్రభలు నిలపడానికి వీలుకాదు

ప్లాట్లు వేసిన వారితో మాట్లాడి. తొలగించేలా చూడండి

కోటప్ప కొండ క్షేత్ర అభివృద్ధి, శివరాత్రి ఉత్సవాలకు అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రి ఆనంను కోరుతున్నా

కోటప్పకొండ తిరునాళ్ల నిర్వహణ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు ఆనం, గొట్టిపాటి, చీఫ్ విప్ జీవీతో కలిసి పాల్గొన్న మాజీమంత్రి.





**చిలకలూరిపేట ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** కోటప్పకొండ తిరునాళ్లకు విద్యుత్ ప్రభలే ప్రధానాకర్షణ అని, అవి లేని శివరాత్రి ఉత్సవాలను ఊహించుకోవడమే కష్టంగా ఉంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం కోటప్పకొండ శివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కొండపైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పల్నాడు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు, నరసరావుపేట, మాచర్ల ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మారెడ్డిల సమక్షంలో, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కోటప్పకొండ ఉత్సవాల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి, రోడ్ల నిర్మాణం.. విస్తరణపై మంత్రులు, అధికారులకు ప్రత్తిపాటి విస్పష్టంగా అభిప్రాయాలు తెలియచేశారు. కొండదిగువన విద్యుత్ ప్రభలు నిలిపేందుకు ఇబ్బంది లేకుండా చూడాలని, రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో పొలాలను చదునుచేసి వేసిన ప్లాట్లపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ప్లాట్లు ఉంటే.. విద్యుత్ ప్రభలు నిలపడానికి, వాటిని చూడటానికి భారీగా తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్లాట్లు వేసిన వారితో మాట్లాడి, ప్రభలకు ఇబ్బంది లేకుండా అధికారులు వాటి తొలగింపుపై దృష్టి పెట్టాలన్నారు. చీకట్లో పాతుడు రాళ్లు, కర్రలు తగిలి భక్తులు ప్రమాదానికి గురయ్యే అవకాశముందన్నారు.

**కోటప్పకొండ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులు...**

నరసరావుపేట శాసనసభ్యులు అరవిందబాబుకి, తనకు మంచి సన్నిహిత సంబంధాలున్నా యని మా మైత్రిని ఎవరూ తప్పుగా భావించాల్సిన పనిలేదని ప్రత్తిపాటి తెలిపారు. కోటప్పకొండ ప్రముఖ ఆధ్యాత్మిక శైవక్షేత్రమని, రాష్ట్రవ్యాప్తంగా పేరున్న గొప్ప దేవాలయమని, ఆలయ అభివృద్ధికి శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాల్సిందేనని ప్రత్తిపాటి, మంత్రి ఆనంను కోరారు. కొండవీడు కోట పర్యాటక ప్రదేశమని, దానితో కోటప్పకొండకు పొంతన లేదన్నారు. కోటప్పకొండకు వచ్చే విద్యుత్ ప్రభల్లో 80శాతం చిలకలూరిపేట నియోజకవర్గం నుంచే వస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలను ఘనంగా నిర్వహించున్నామని, అందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం ఇప్పటికే తలమునకలైందన్నారు.

**దొంగలపై నిఘా పెట్టండి..**

కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెవెన్యూ, పోలీస్ తదితర విభాగాల యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. శివరాత్రి రోజున బయటి రాష్ట్రాల నుంచి దొంగలు ఎక్కువగా వస్తున్నారని, భక్తుల జేబులు కొట్టేసి, మహిళల బంగారు నగలు కాజేసి రాత్రికి రాత్రే ఉడాయిస్తున్నారని, వారిని గుర్తించడంలో పోలీస్ వారు ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రత్తిపాటి జిల్లా ఎస్పీ కృష్ణారావుకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు, గ్రంథాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, దర్శి నియోజకవర్గం ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జున రావు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కోటప్పకొండ దేవస్థాన చైర్మన్, ఈవో, ఆర్డీవో మధులత , వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకురాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ రైతుల ఆనందం జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

రైతులు, ప్రజలు హక్కులను గౌరవిస్తూ వారికి భరోసా కల్పించడమే కుటమి ప్రభుత్వం సుపరిపాలన లక్ష్యం....

డేటా చాలా స్పష్టంగా, తప్పులు లేకుండా రైతులు మెచ్చే విధంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ....

జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం గుర్రపాలెం గ్రామ సచివాలయ ప్రాంగణంలో బుధవారం మీ భూమి -- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఏపిలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని, రైతులు, ప్రజలు అంతా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భూములు రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కొత్త పాసు పుస్తకాలు పంపిణీని రైతులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాలు పంపణీపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, రాష్ట్రంలో ప్రతిమాసంలో జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు అవుతున్నారని అన్నారు. 1923 సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం వారు సర్వే చెయ్యగా, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో 2024-25 గత ప్రభుత్వం మొదలు పెట్టనా తప్పులు, తడకలుతో ప్రజలకు విపరీతమైన ఇబ్బందులు తలెత్తాయని అన్నారు. టైటిలింగ్ యాక్టు తీసుకువచ్చి గత ప్రభుత్వం అధినేత జగన్ ఫోటోను ముద్రించుకుని అందించారని ప్రజల్లో భూముల భద్రతలో పలు అనుమానాలు తలెత్తి ప్రభుత్వానికి వ్యతిరేక ఓటువేసి, కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వ చర్యలపై అన్ని వర్గాలు ప్రజలు అసంతృప్తి నేపథ్యంలో రీ సర్వే తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చుచున్నామని తెలిపారు. భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడం మన ప్రజా ప్రభుత్వం లక్ష్యంమని అన్నారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండు టైటలింగు యాక్టు రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. కొత్త పాసు పుస్తకాలు పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని, పాసు పుస్తకాలుపై తమ ఫోటోలకు నాటి పాలకులు రూ 22 కోట్లు తగలేశారని అన్నారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం అనేది ప్రథమ కర్తవ్యం కావాలని నిర్థిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని అధికార్లు పనిచెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, జగ్గంపేటసొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, దాట్ల సూరిబాబు రాజు, పడాల రాంబాబు, పడాల బాలాజీ, పడాల ఈశ్వరరావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు పోంద్రు బాలనాగు, ఎమ్మార్వో రమేష్ కుటమి నేతలు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేయడంలో సచివాలయ సెక్రెటరీల నిర్లక్ష్యవైఖరి...

పల్నాడు జిల్లాలో నత్తనడకన ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే...!

ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాలని ,జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల కఠినమైన మార్గదర్శకాలు ఇచ్చిన ఖాతర్ చేయని సచివాలయ సెక్రెటరీలు..

ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేయాల్సిన సర్వే సిబ్బంది..

కొన్ని చోట్ల -కుటుంబ యజమానులను కార్యాలయాలకు పిలిపించుకుంటున్నారన్న ఆరోపణలు ..?





**పల్నాడు జిల్లా నరసరావు పేట ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేయాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యానికి సచివాలయ సిబ్బంది తూట్లు పొడుస్తున్నారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ( ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే ) ద్వారా కుటుంబాల ఆర్థిక, సామాజిక, విద్యా వివరాలను సేకరించి, ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ జారీ చేయడం ప్రభుత్వ లక్ష్యం కాగా, పల్నాడు జిల్లాలో సచివాలయాల సెక్రటరీల నిర్వాకంతో నత్తనడకగా సాగుతోంది. గతేడాది డిసెంబరు 15 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభించాల్సి ఉన్నా..సాంకేతిక కారణాలతో ఇబ్బందులు ఎదురయ్యాయి. వీటన్నింటినీ ప్రభుత్వం పరిష్కరించినా.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది చొరవ చూపకపోవడంతో ప్రగతి కనిపించడం లేదు. ప్రభుత్వ ఆదేశాలను, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల కఠినమైన మార్గదర్శకాలను సచివాలయ సెక్రటరీ లు సరిగ్గా అమలు చేయకపోవడం వల్ల ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే ప్రక్రియలో ఆలస్యం మరియు నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నట్లు సమాచారం.

ఉదయం ఏడుగంటలకు సర్వే...

ఉదయం ఏడు గంటలకు సర్వే లో పాల్గొనాలని కలెక్టర్ మార్గదర్శనం చేసిన ..10 గంటలైనా జిల్లాలో ఉన్న నాలుగువేల ఐదు వందలకు పై చిలుకు సర్వేలో పాల్గొనవాల్సిన వారు నేడు..కేవలం 62 మంది మాత్రమే సర్వేలో పాల్గొన్నారనీ తెలుస్తుంది..

**ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేయాల్సిన సర్వే సిబ్బంది..**

సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రస్తుతం ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాలను సరిచూడటంతోపాటు నిర్దేశించిన 38 ప్రశ్నలను అడిగి వివరాల ద్వారా కొత్త మార్పులను అప్‌డేట్ చేస్తున్నారు. ఈ సర్వే ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాల అమలులో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. జియో ట్యాగింగ్ ఆఫీసుల్లో తీసుకుంటుండడంతో జిల్లాలో అక్కడక్కడ కొంతమంది సచివాలయ సిబ్బంది కుటుంబాల వద్దకు వెళ్లకుండా కుటుంబ యజమానిని కార్యాలయాల వద్దకు పిలిపించుకుని వారి వివరాలను యాప్ లో నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి,

**కూటమి ప్రభుత్వ ఉద్దేశం...**

ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేయడంలో సచివాలయ సెక్రెటరీల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల జీవన ప్రమాణాలు అర్థం చేసుకుని భవిష్యత్తులో పాలనను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు మండలంలోని ప్రతి కుటుంబం యొక్క సామాజిక-ఆర్థిక స్థితిగతులను శాస్త్రీయంగా ప్రత్యేక మట్నబైల్ యాప్ ద్వారా ఆధార్ ఆధారంగా గుర్తింపును నమోదు చేయాలి. సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా సర్వే చేయాల్సి ఉన్నా కొందరు సచివాలయ సిబ్బంది తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో కేవలం 24.54 శాతం మాత్రమే పూర్తయింది.



# హోలీ క్రాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఈ నెల 7న పిల్లల పెంపకం తల్లిదండ్రుల పాత్ర పై ఉచిత శిక్షణా

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బదుగు కృష్ణ ఫిబ్రవరి 4 (అఖండ భూమి న్యూస్) :** పిల్లల పెంపకం తల్లిదండ్రుల పాత్ర పై హోలీ క్రాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఒక్క రోజు ఉచిత శిక్షణా పిల్లల ఎదుగుదలలో ప్రధాన పాత్ర పోషించేది... కుటుంబం- పాఠశాల - సమాజంతేదీ: 07 ఫిబ్రవరి 2026, శనివారము ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఒక్క రోజు ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించానున్నారు మూడు దశాబ్దాలుగా అంకితభావంతో అలుపెరగని కృషితో ఎందరో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు స్ఫూర్తినిచ్చిన ప్రముఖ సైకాలజిస్ట్ మరియు వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్. ప్రత్యూష సుబ్బారావు చే ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడును పిల్లలు ఎదగాలి.. శారీరకంగా దృఢంగానూపిల్లలు ఎదగాలి మానసికంగా బలంగా పిల్లలు ఎదగాలి భావవ్యక్తీకరణలో సృజనాత్మకంగా.. పిల్లలు ఎదుగుదలలో ప్రధాన పాత్ర పోషించేది కుటుంబం, పాఠశాల ఉ సమాజం.

# వైసీపీ నేతల దౌర్జన్య వ్యాఖ్యలకు గట్టిగా హెచ్చరించిన : తెలుగు దేశం పార్టీ వీర మహిళలు



**చిలకలూరిపేట ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో వైసీపీ నేతలు ఇటీవల చేస్తున్న అనుచిత, అహంకారపూరిత వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ వీర మహిళలు తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా అంబటి రాంబాబు ఘటనకు సంబంధించిన పరిణామాలు, అలాగే విడదల రజినీ మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ను ఏకవచనంతో సంబోధించడం వారి సంస్కారహీనతకు నిదర్శనమని మహిళలు మండిపడ్డారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ "ముందుగా వైసీపీ నేతలు తమ అసమర్థ పాలనను, అవినీతి పాలనను గుర్తు చేసుకోవాలి. ప్రజలు ఎందుకు ఛీ కొట్టారో, ఎందుకు అధికారాన్ని త్రోసిపుచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. చిలకలూరిపేట ప్రజలు మీను బహిరంగంగా తిరస్కరించి నియోజకవర్గం నుంచి బదిలీ చేశారన్న సంగతి మర్చిపోవద్దు" అని హెచ్చరించారు. నియోజకవర్గం నుంచి ప్రజల ఆగ్రహంతో బయటకు పంపబడిన నాయకులు మళ్లీ ఇక్కడ పోటీ చేస్తే ప్రజలు ఎలా గుణపాఠం చెబుతారో వారికి బాగా తెలుసునని అన్నారు. ప్రజల చేతిలో ఓడిపోయిన వారు, ప్రజాభిమానం పొందిన మా నాయకుడు పుల్లారావు స్థాయిలో మాట్లాడే అర్హతే లేదని స్పష్టం చేశారు. పుల్లారావు చిలకలూరిపేట అభివృద్ధికి అంకితభావంతో పని చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని, అలాంటి నాయకుడిని తక్కువ చేసి మాట్లాడడం వైసీపీ నేతల నీచ రాజకీయానికి పరాకాష్ట అని మహిళలు ఆరోపించారు. ఇకపై మా నాయకులపై, పార్టీపై అసభ్య పదజాలంతో దాడులు చేస్తే ఊరుకోబోమని, అవసరమైతే రోడ్డెక్కి పోరాడతామని, ప్రజల మద్దతుతో గట్టిగా సమాధానం ఇస్తామని తెలుగుదేశం పార్టీ మహిళలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు మిరియాల రత్నకుమారి, జరీనా సుల్తానా, అమరా రమాదేవి, అద్దంకి అనిత బాయి, కూనల ప్రమీలా, యాదాల సుజాత, పోపూరి లక్ష్మి, పాములపాటి శివకుమారి, కొత్త కుమారి, జంగా సుజాత,కంచర్ల కరుణ,రాయని హరిత, కనమర్లపుడి లక్ష్మి తిరుమల, అనంత వీరకుమారి, చెన్నంశెట్టి పద్మ,అరేకట్ల త్రివేణి,నల్లమోతు ఉదయలక్ష్మి, ఫాతిమా, తెప్పలి కాసులమ్మ,వనిత బాయి,సుభాషిణి, కనికరం, తులసమ్మ, అఖిల బాయి, బిబి జాన్, దుర్గ బాయి తదితరులు పాల్గొన్నారు.

# జనవాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం

జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** జనవాణి కార్యక్రమంలో ఇచ్చిన ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ రాజాన వీర సూర్య చంద్ర హామీ ఇచ్చారు నాతవరం గ్రామంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను వివరించి వినతులు అందజేశారు మండలంలో పి ఎన్ డి పాలెం గ్రామ రెవిన్యూ లో షెడ్యూల్ ఏరియా లో సాగు చేస్తున్న భూములను మైదాన ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు తనకా పేరుతో స్వాధీనం చేసుకొని అనంతరం రీసర్వే లో అన్యాయంగా ఆన్లైన్ చేసినట్లు గిరిజనులు ఫిర్యాదు చేశారు ఊటమల్ల గ్రామానికి చెందిన పలువురు రైతులు పాస్ పుస్తకాల సమస్యలపై వెనుకలు సమర్పించారు జనని కార్యక్రమంలో 14 ఫిర్యాదులు అందయని వాటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి జనని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నాతవరం మండలం జనసేన ఎస్టీ సెల్ అధ్యక్షులు జంపా రమణ లింగాలు మాకిరెడ్డి వెంకటరమణ ఎం ప్రసాదు రాజాన సత్యనారాయణ గుడివాడ కృష్ణ వర్రే నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం.... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రం వద్ద జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనుకు 3 లక్షల ఏడు వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోట్రూ కృష్ణ , మన్యవారిపాలెం టిడిపి అధ్యక్షులుపోట్రూ రాముడు, బొడ్డు బుజ్జి, దేవర లోవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి బుగ్గనకు షాక్..

సొంత బంధువులే టీడీపీ లోకి చేరిక...





**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** బేతంచర్ల పట్టణానికి చెందిన బుగ్గన చంద్రారెడ్డి గారి సతీమణి బుగ్గన విజయలక్ష్మి, వారి కుమారుడు బుగ్గన ఉదయ్ కిరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ కండువా కప్పుకున్నారు, బుగ్గన రాజారెడ్డి అహంకారపూరిత వైఖరికి వ్యతిరేకంగా ఆయన సొంత కుటుంబ సభ్యులే అసంతృప్తి వ్యక్తం చేస్తూ, కోట్ల కుటుంబం సేవలను, వారి రాజకీయ నిజాయితీని గుర్తించి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కోట్ల కుటుంబ నాయకత్వంపై విశ్వాసం ప్రకటిస్తూ, వైసీపీని వీడిన బేతంచర్ల పట్టణానికి చెందిన బుగ్గన చంద్రారెడ్డి గారి సతీమణి బుగ్గన విజయలక్ష్మి, వారి కుమారుడు బుగ్గన ఉదయ్ కిరణ్ రెడ్డి, తాసిల్‌పేటకు చెందిన నజీర్ మక్బుల్ కుటుంబ సభ్యులతో పాటు, సంజీవ్ నగర్‌కు చెందిన రామదుర్గం మధు, చనుగొండ్ల ఎర్రమల, సంజీవ్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరడం విశేషం. ఈ సందర్భంగా డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ కోట్ల సుజాతమ్మ గారు నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ కండువా కప్పి, టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి పేరు పెట్టాలి.!అని కేంద్ర మంత్రి కి నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి వినతి..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 22న జరిగే భారత స్వాతంత్ర్య తొలి పోరాట వీరుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి సందర్భంగా, ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయంగా అనే పేరును అధికారికంగా ప్రకటించాలని బుధవారం న్యూ ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు ను కలిసి నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు ఎదురు నిలబడి ప్రాణాలర్పించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగానికి ఇదే నిజమైన నివాళి అని కేంద్ర మంత్రికి వివరించారు

## 6 న కినపర్తి లో బిజెపి విస్తృతస్థాయి సమావేశం

మండల పార్టీ కార్యదర్శి (2)సిగ్గే సన్యాసిరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 6 శుక్రవారం మండలంలోని కినపర్తి గ్రామంలో భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి-2 సెగ్గే సన్యాసిరావు తెలిపారు. బిజెపి కొయ్యూరు మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం. శాంతకుమారి, పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి, ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, అరకు నియోజకవర్గ ఇన్చార్జి పాంగి రాజారావు, పాడేరు ఏఎంసి చైర్ పర్సన్ మంగతల్లి తదితరులతో పాటు పలువురు జిల్లాస్థాయి నేతలు హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన విధివిధానాలు, పార్టీ బలోపేతం తదితర విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే కినపర్తి పంచాయతీతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు వార్డు సభ్యులు పేసా కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు జిల్లా అధ్యక్షురాలి సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలో గల బిజెపి నేతలు కార్యకర్తలు వివిధ నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్నవారు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కార్యదర్శి సన్యాసిరావు కోరారు.

## శ్రీశైలం ఫారెస్ట్ అటవీశాఖ అధికారులు ముమ్మర తనిఖీలు..!





**శ్రీశైలం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** నల్లమల టైగర్ రిజర్వ్ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి కఠినంగా అమలు చేయుట కొరకు అటవీ శాఖ తరచుగాతనిఖీలు నిర్వహిస్తూచర్యలుతీసుకుంటోంది. కనుక ప్రతి ఒక్క దుకాణదారులు హోటల్ నిర్వాహకులు ఈ ఖచ్చితమైన నిబంధనలు పాటించవలసిందిగా శ్రీశైలం అటవీశాఖ అరేంజ్ అధికారులు తెలియ జేశారు ఈ తనిఖీల్లో తిరుముల శెట్టి శ్రీకాంత్ 5/6 తిరుమల శెట్టి శ్రీను గుంటూరు జిల్లా వినుకొండ గ్రామము చెందిన అనే వ్యక్తి వాహనం నంబర్ఎూా 39 43 4604,గల టాటా ఇంట్రాల్ వాహనంలో నరసరావు పేట నుండి శ్రీశైలం లోని హోటళ్లకు, సరఫరా నిషేధించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను శ్రీశైలం రేంజ్ అటవీ సిబ్బంది శిఖరం చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో సదరు వాహనంలో 150 బండిల్స్ ప్లాస్టిక్ ప్లేట్లు మొత్తం 6000 ప్లాస్టిక్ ప్లేట్లు ఉన్నట్లు గుర్తించి అటవీ శాఖ వారుస్వాధీనం చేసుకున్నారు. శ్రీశైలం ప్రాంతం పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత గల ఆధ్యాత్మిక మరియు పర్యాటక కేంద్రం కావున, శ్రీశైలం రేంజ్ పరిధిలో ప్లాస్టిక్ వినియోగం వలన అటవీ ప్రాంతానికి, వన్యప్రాణులకు మరియు ప్రకృతి సమతుల్యతకు తీవ్ర నష్టం కలుగుతుంది. కనుక శ్రీశైలం ప్రాంతంలోని అన్ని సత్రాల నిర్వాహకులు, దుకాణదారులు, హాటరీటల్ యజమానులు మరియు వ్యాపారులు తప్పనిసరిగా ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో పర్యావరణహితమైన కాగితంఇతర ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించవలసిందిగా ఈ నిబంధనలను అతిక్రమించిన పక్షంలో కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడమైనది. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా భావించి, శ్రీశైలం ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మార్చేందుకు ఆటవీ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించవసిందిగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, శ్రీశైలం వారు అటవీ క్షేత్ర అధికారి శ్రీశైలం రేంజ్ ఆఫీసర్ తెలిపారు

## రోడ్ టాక్స్ కట్టని టిప్పర్ వాహనానికి 2,45,000 రూపాయలు జరిమానా...



**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 04(అఖండభూమి న్యూస్):** మోటార్ వెహికల్ తనఖీ అధికారి టి. క్రాంతికుమార్ నిర్వహించిన సాధారణ తనిఖీల్లో భాగంగా డోన్ నేషనల్ హైవే 44 దత్తాత్రేయ గుడి వద్ద ఒక టిప్పర్ ఎూా26ఖీ0219 ను ఆపి తనిఖీ చేయడం జరిగినది రెండు సంవత్సరాలుగా ఫిట్నెస్ మరియు మూడు సంవత్సరాల నుండి రోడ్ టాక్స్ కట్టకుండా వెల్దుర్తి వద్ద రైల్వే కాంట్రాక్టు వర్క్ చేస్తున్నట్టు గుర్తించి ?2,45,000/- (రెండు లక్షల నలభైఅయిదు వేల రూపాయలు) జరిమానా విధించి డోన్ =ుజ డిపో కు తరలించారు

## కష్టకాలంలో ప్రజల పక్షాన నిలబడేది, పోరాడేది వైసిపినే

ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు



**శంఖవరం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కష్టకాలంలో ఉన్న ప్రజల పక్షాన్న వారికి అండగా నిలబడేది, పోరాడేది వైసిపి పార్టీనేనని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు పేర్కొన్నారు. శంఖవరం మండలంలోని గ్రామాల్లో బుధవారం గిరిబాబు పర్యటించి, పలువురు కార్యకర్తలను కలుసుకుని వారి యోగ, క్షేమాలను తెలుసుకోవడంతోపాటు, కష్టంలో ఉన్న పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని మండపం గ్రామానికి చెందిన పూర్వ కరణం అల్లు అప్పలరాజు, ఒంద్రు రాజులు, పెదమల్లాపురం గ్రామానికి చెందిన నిండుకుండల సోమరాజు, గొంది గ్రామానికి చెందిన మురిపిండి రాజులమ్మ, గొంది కొత్తపల్లి గ్రామానికి చెందిన అల్లు ఏడుకొండలు, దిగుమర్తి వరహాలరావు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించి, ఆయా కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి, వారికి అండగా వైసిపి పార్టీ ఉంటుందని, మీకు ఏ కష్టం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో వైసిపి నేతలు నరాల శ్రీనివాసరావు, కూనిశెట్టి మాణిక్యం, నక్కా మాణిక్యం, నక్కా బాబీజీ, ఈగల అప్పారావు, గంగా సతీష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన ఓబులేష్ కు ఆర్థిక సహాయం అందించిన మండల టిడిపి నాయకులు



**డోన్ నియోజకవర్గం ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి04(అఖండభూమి న్యూస్):** బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం హరిజనవాడకు చెందిన బందరుగాళ్ల.ఓబులేష్ కు గత నెల క్రితం లారీ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామంలోని టిడిపి నాయకులు 10 వ వార్డ్ మెంబర్ బొమ్మేగాళ్ల. నాగరాజు,8 వ వార్డ్ కోలు. మనోహర్, టీడీపీ నాయకులు అగ్గిరాజు, కోలు. సత్యం, బాకరిగాల్ల. నాగేంద్ర,దండు. రామయ్య, రామతీర్థం. నాగరాజు, వేణు, కొసనపల్లి రామాంజి. 6 వేల రూపాయలు అతనికి బుధవారం వారు ఆర్థిక సహాయం అందజేశారు. అంగవైకల్యం పొందిన బందరు గాళ్ళ. ఓబులేష్ భార్య నాగలక్ష్మమ్మ మాట్లాడుతూ... ఇంటి యజమాని ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోయాడని ,తమ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, తమను అన్ని విదాలుగా ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఈ వచ్చే ఆదివారం శ్రీ అభయాంజనేయ స్వామి వారికి లక్ష తమలపాకుల పూజ



**ఆలమూరు, ఫిబ్రవరి 4(అఖండ భూమి న్యూస్):** జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ ఆలమూరు మండలం చొప్పెల్ల నేషనల్ హైవే రోడ్డు హై స్కూల్ ఎదురుగా కాలువ ఒడ్డున వెలసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామివారి ఆలయంలో ఈ ఫిబ్రవరి నెల 8వ తారీఖు ఆదివారం మాఘ బహుళ సప్తమి సందర్భంగా అభయాంజనేయ స్వామి వారికి పంచామృతములు సుగంధ ద్రవ్య జలములతో అభిషేకము, లక్ష తమలపాకుల పూజ కార్యక్రమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగును. కావున చొప్పెల్ల పరిసర గ్రామాల రామభక్తులు భక్త మహాశయులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి యొక్క పూజా కార్యక్రమాలు తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించవలసిందిగా ఆలయ పూజారి వై లక్ష్మీ నరసింహ ఆచార్యులు(బుజ్జి రావు) మనవి చేస్తున్నారు.గ్రామస్తులు ఆలయ సిబ్బంది మరియు రామభక్తులు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం జరుగును.భక్తులందరూ ఆహ్వానితులే.

## అరాచకం.. విధ్వంసంతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలన్నదే జగన్ వ్యూహం : ప్రత్తిపాటి

దానిలో భాగంగానే జగన్ తన పార్టీ శ్రేణుల్ని రెచ్చగొట్టే మాటలు, చర్యల దిశగా ప్రోత్సహిస్తున్నారు.

జగన్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు తాను చేపట్టిన అభివృద్ధి యజ్ఞాన్ని ఆపరు.

రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న మంత్రి లోకేశ్ సంకల్పాన్ని జగన్ కుట్రలు నీరుగార్చలేవు.

ఆర్టీసీ డిపో ప్రాంగణంలో రూ.50 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** అరాచకం, విధ్వసంతో రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చి, అంతిమంగా అభివృద్ధికి దూరం చేయాలన్న వ్యూహంలో భాగంగానే జగన్ తన పార్టీ శ్రేణుల్ని రెచ్చగొట్టే చర్యలు, ప్రసంగాల దిశగా ప్రోత్సహిస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణంలో రూ.50లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది, ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

### రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలన్నదే జగన్ వ్యూహం..

ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతో తలపెట్టిన రాష్ట్ర అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకొని, రాష్ట్రంలో విధ్వంసం, అరాచకం సృష్టించాలన్నదే జగన్ వ్యూహమని, పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలన్న కుట్రలో భాగంగానే మాజీముఖ్యమంత్రి తన పార్టీ శ్రేణుల్ని విద్వేషపూరిత ప్రసంగాలు, మాటల దిశగా రెచ్చగొడుతున్నాడని మాజీమంత్రి వివరించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న నాయకుడు, 4వసారి ముఖ్యమంత్రి ఉన్న చంద్రబాబును ఉద్దేశించి వాడకూడని భాష వాడేలా తన పార్టీ నాయకుల్ని రెచ్చగొట్టి, వారిద్వారా అశాంతి, అలజడులు రేపితే పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూడరన్నదే జగన్ కుట్ర అని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెంది, ప్రజలు సుఖసంతోషాలతో ఉంటే కూటమిప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచిపేరు వస్తుందని, దాంతో ప్రజలు తనను నమ్మరని, తన దుర్మార్గ రాజకీయాలు సాగవన్న దురాలోచన, దురుద్దేశంతోనే జగన్ రాష్ట్ర విధ్వంసమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రోత్సాహం... ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన విశ్వసనీయత, విజన్ తో తాను అనుకున్న విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాడని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. జగన్ ఎన్ని ఆటంకాలు, అడ్డంకులు సృష్టించినా చంద్రబాబు లక్ష్యాన్ని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్న మంత్రి లోకేశ్ సంకల్పాన్ని నీరుగార్చలేడని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

### ఆర్టీసీ డిపో ప్రాంగణంలో చేపట్టిన అభివృద్ధి పనులు...

పట్టణంలోని ప్రధాన బస్టాండ్ లోని సమస్యల్ని ఆర్టీసీ పూర్వ ఎండీ ద్వారకా తిరుమలరావు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయించారని ప్రత్తిపాటి చెప్పారు. కోరిన వెంటనే నిదులు మంజూరు చేసిన ద్వారకా తిరుమలరావు మంచితనాన్ని ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది గుర్తించాలన్నారు. వర్షం వస్తే నీరు నిలిచి ఆర్టీసీ డిపో చెరువును తలపిస్తోందని, లోతట్టు ప్రాంతమైనందున వర్షపు, బురదనీటితో ప్రయాణికులు, ఆర్టీసి సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించడానికే నేడు సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.50లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులు కాకుండా, ఇంకా అదనంగా చేయాల్సినవి ఉన్నాయని, వాటిని కూడా త్వరలోనే కార్యరూపం దాల్చేలా చూస్తామని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పుడు ప్రారంభించిన పనులు ఏప్రియల్ నాటికి పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించినట్టు ఆయన చెప్పారు. మంచి ప్రభుత్వముంటేనే ఆర్టీసీ సంస్థకు, ఉద్యోగులకు మంచి భవిష్యత్ ఉంటుందని, స్థానిక ఆర్టీసీ డిపో ఆదాయం పెంపుపై అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఖాళీగా ఉన్న స్థలాలపై ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆర్టీసీ యూనియన్లు ఎన్ని ఉన్నా.. సంస్థ బలోపేతం.. మనుగడే అందరి ప్రధాన లక్ష్యం కావాలన్నారు. రాజకీయాలతో పనిలేకుండా సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత సంతోషమే లక్ష్యంగా అందరూ స్నేహపూర్వకంగా మెలగాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, ఆర్టీసీ ఈడి నాగేంద్ర ప్రసాద్, ఆర్ఎం అజిత్ కుమారి, ఆర్టీసీ డీఎం యద్దనపూడి వేణు, బీజేపీ నాయకులు పోట్రూ పూర్ణ చంద్రరావు, ఆర్టీసీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, వరప్రసాద్, పావులూరి వెంకటేశ్వరరావు , కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఫైనాన్స్, బ్యాంకుల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చర్య తీసుకోవాలి..!

సి.పి.ఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు.. పిక్కిలి. వెంకటేశ్వర్లు డిమాండ్..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం స్థానిక వినోద్ మిశ్రా కార్యాలయంలో లిబరేషన్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఆర్బిఐ నిధులతో ప్రైవేట్ బ్యాంకులు తక్కువ ఒడ్డికి రుణం తెచ్చుకుని,ప్రవేటు ఫైనాన్స్ నడపడం జరుగుతుందన్నారు.అయితే పేరుకే ఆర్బిఐ నిబంధన ప్రకారం ప్రజలకు రుణాలు అందిస్తామని దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డుకు లబ్ధిదారులకు ఫోన్ చేసి లోన్ ఇచ్చే ప్రక్రియ చేస్తున్నారని అన్నారు.అయితే ప్రజలకు టీవీఎస్,బజాజ్ ఫైనాన్స్, వీటితోపాటు ఇతర అనేక కంపెనీల పేరుతో టీవీలు ఫ్రిజ్లు బైక్ మోటర్లు ఇంటి రుణాలు,వెహికల్స్,ఆటోలు,ఆఖరికి సెల్ ఫోన్లు,కూడా ఈ.ఎం.ఐ ద్వారా కస్టమర్లకు అవసరం లేకున్నా డైరెక్ట్ గా ఫోన్కాల్ ద్వారా ఫోన్లు చేసి మీ సివిల్ బాగా ఉందని మీకు లోన్ శాంక్షన్ అయిందని మీరు స్థానికంగా ఉండే ఫైనాన్స్,బ్యాంక్ దగ్గరికి వెళ్లాలని ఫోన్ ద్వారా చెప్పడం జరుగుతుందన్నారు అయితే ఇన్సూరెన్స్ పేరుతో రిజిస్టర్ పేరుతో లక్ష రూపాయలకు 5000 రూపాయలు. కట్ చేసి మిగతా అమౌంట్ను లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తానున్నారు.లబ్ధిదారుడు నెల కంతులు ఈ.ఎం.ఐ కట్టకపోతే 500 రూపాయలు ఫైన్ వేసే పరిస్థితి ఉందన్నారు.దీనికి తోడు వాయిదాలు పడితే లబ్ధిదారుల దగ్గర ఉన్న సొమ్మును కంపెనీ యజమాన్యం తీసుకుపోవడం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం పోలీసుల ద్వారా డబ్బు వసులు చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా వ్యక్తిగతంగా ఫైనాన్సు రుణం ఇస్తే చెక్కు రూపంలో వారే రిజిస్టర్ చేసుకొని చెక్ బౌన్స్ అయితే స్థానికంగా ఉండే బ్యాంకర్స్ ద్వారా కాకుండా టెలి కాల్ ద్వారా ప్రజలను పోలీసుల ద్వారా లాయర్ల ద్వారా భయ పెట్టడం జరుగుతుందన్నారు ఇలా గతంలో కూడా మైక్రో ఫైనాన్స్ షేర్ మూల కంపెనీలు మరెన్నో ఇలాంటి దాడులకు పాల్పడి అనేకమంది ప్రజలు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు.ఈ మధ్యకాలంలో ఈ.ఎం.ఐలు ద్వారా అనేకమంది అవమానాల గురై ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కంపెనీల పైన మైక్రో ఫైనాన్స్ కంపెనీల పైన చర్య తీసుకొని ప్రజలకు రక్షణ ఇవ్వాలన్నారు లేకపోతే సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తాలుక నాయకులు లింగాల. శ్రీనివాసులు,నందికొట్కూరు మండల కార్యదర్శి స్వామన్న, జూపాడు బంగ్లా మండల కార్యదర్శి టి. నరసింహులు వేల్పుల. ఏసన్న,వడ్డే శ్రీరాములు,ప్రసాద్,మహిళ నాయకురాళ్లు ఎస్ బి బి, ముత్తుజాబి తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు ద్రోహం చేసింది జగన్ నే...!! నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి

రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో జగన్ ప్రజా ధనం లూటి చేశారు.!

రాయలసీమకు వైసీపీ చేసిన ద్రోహంపై ముందు సమాధానం చెప్పాలి.!

దివంగత ఎన్ టీ ఆర్ వల్లే రాయలసీమకు తాగు, సాగునీరు.!

మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి డిమాండ్...



**నందికొట్కూరుఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** రాయలసీమకు ఎక్కువ అన్యాయం చేసింది జగన్ పాలనలోనేనని,మీ ద్రోహం పై సమాధానం చెప్పి వై.సీ.పీ సభ జరుపుకోండనీ,రాయలసీమకు టీ.డీ.పీ,వై.సీ.పీ ఏమి మేలు చేసిందో కొండారెడ్డి బురుజు వద్ద చర్చకు వైసీపీ నాయకులు సిద్దమా అంటూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి బహిరంగ సవాల్ విసిరారు.బుధవారం కర్నూలు కంట్రోల్ రూమ్ వద్ద తన కాంప్లెక్స్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.దివంగత ముఖ్యమంత్రి నందమూరి.తారక రామారావు కృషి వల్లే తెలుగు గంగా,జి.ఎన్.ఎస్ ఎస్,హెచ్.ఎన్ ఎస్.ఎస్ ఏర్పడి తాగు,సాగు నీరు అందిందని,రాయలసీమ ద్రోహనిక పాల్పడి మళ్ళీ బహిరంగ సభనా వై.సీ.పీ కీ ఛిగ్గుండాలనీ.వై.సీ.పీ ఐదేళ్ల పాలనలో రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టు లకు ఒక గంప మట్టి వేశావా జగన్,జీ ఓ 365 పేరుతో రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టు లకు మరణశాసనం రాసింది నువ్వు కాదా జగన్ అంటూ బైరెడ్డి మండి పడ్డారు. కరువు,అప్పులు,నిరుద్యోగం రాయలసీమను వెంటాడుతున్నాయని,ప్రాజెక్టు కట్టి పొలాలకు నీరు ఇచ్చి చీకటి తరిమి కొట్టాలనీ గల్లీ నుంచి ఢిల్లీ వరకు తన నాయకత్వంలో అనే పోరాటాలు, ఉద్యమాలు చేసి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికీ రాయలసీమ కష్టాలు చెప్పామని బైరెడ్డి.రాజశేఖరరెడ్డి వివరించారు.మా వెతలు పోతుందన్న ఆశా తో ఉన్న రాయలసీమ ప్రజలకు రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో రాయలసీమకు కాకుండా నెల్లూరు జిల్లా రిజర్వాయర్లకు నీరు తరలించాలనుకోవడం ద్రోహం కాదా జగన్ అని బైరెడ్డి,నిలధీశారు.రాయలసీమకు కేసీఆర్,జగన్ లు తోడు దొంగలు అని బైరెడ్డి అన్నారు.ఒకే కంచం,ఒకే మంచం లో ఉన్న జగన్,కేసీఆర్ పాలనలోనే ప్రజా ధనం దోచుకునేందుకు రాయలసీమ ఎత్తిపోతల పథకం తెచ్చారని,ఇది సాధ్యం కాదని ఆ నాడే జగన్ ప్రభుత్వం కు తాను సూచనలు చేశానన్నారు.జగన్ పాలనలో సక్రమంగా అనుమతులు లేవని రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోతే తన తప్పిదం కప్పిపుచ్చుకునేందుకు సీ.ఎం చంద్రబాబు ఆపారు అనడం సరి కాదన్నారు.బానకచర్ల కాంప్లెక్స్ వద్ద ఎస్.ఆర్.బి సి,తెలుగుగంగ ప్రధాన కాలువల నీటి ప్రవాహానికి అడ్డం వేసి ఎస్కేప్ ఛానల్ ద్వారా కుందూనదిలో పోసి ఐదేళ్ళు రాయలసీమకు కాకుండా నెల్లూరు కు తరలించింది నిజం కాదా జగన్ అన్నారు.కృష్ణా యాజమాన్యబోర్డు విశాఖపట్నం లో పెట్టాలని జగన్ నిర్ణయం చాలా బాధేసిందని బైరెడ్డి,అన్నారు.నీటి నిలువ రిజర్వాయర్లు రాయలసీమ లో నిర్మాణం చేయకుండా రోజుకు 3 టీ.ఎం సి ల నీరు తోడి ఏమి చేస్తావ్ జగన్,రూ.6 వేల కోట్లు ధోసుకోవడం కోసమే కదా అన్నారు.కేవలం రూ.900 కోట్ల తో సిద్దేశ్వరం వద్ద కృష్ణానది పై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేస్తే సంగమేశ్వరం వద్ద 60 టీ ఎం సి ల నీరు నిలిచి రాయలసీమ ప్రాజెక్టు లకు అంది కరువు,వలసలు, నిరుద్యోగ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనీ,ఆ వైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని బైరెడ్డి.రాజశేఖరరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో టీ.డీ.పీ నాయకులు వేముల శ్రీధర్, మల్లెల పుల్లారెడ్డి, నారాయణ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,సీమ కృష్ణ,రవి కుమార్,రఘునాథ్ రెడ్డి,వీరాపురం కె.వి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్ర దం చేయండి. ఏఐటియుసి



**పత్తికొండ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ గ్రామపంచాయతీ కా ర్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో బుధవారం కార్మికుల సమ స్యలు పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె నోటీసు పంచా యతీ కార్యదర్శి ఈఒ నరసింహులుకు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా ఏఐ టీయుసి తాలూకా కార్యదర్శి ఎం.రంగ న్న మాట్లాడుతూ గ్రామపంచాయతీ కా ర్మికులు చెత్త చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెల ను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యా లను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నాయని వారు విమ ర్శించారు వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇ వ్వకుండా ప్రభుత్వం వెట్టి చాకిరి పను లు చేయించుకుంటుందని అన్నారు గ్రా మపంచాయతీ కార్మికులకు ప్రతి నెల జీతం చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అదేవిధంగా స మాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల చట్టాన్ని అమలు చేసివారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్,ఈఎస్ఐ,ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని పదవి విరమణ బెనిఫిట్ కింద5 లక్షలు ఇవ్వాలని అదేవిధంగా కార్మికులు పదవి విరమణ పొందిన, మ రణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉ ద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.దశాబ్ద కాలం పాటు పోరాటం చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాల ను రద్దు చేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడలు తీసుకురావటా నికి తీవ్రంగా వ్యతిరేకించారు కార్మికులు రోజు 8గంటల పనిదినాన్ని 12 గంటలు చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిం చారు ఉన్న చట్టాలను యధావిధిగా ఉంచాలని గత సంవత్సరం నవంబర్ 21అమలు లోకి కొత్తగా తెచ్చిన నాలు గు లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మికులు పాల్గొని సమ్మెను జయప్ర దం చేయాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ తాలూకా అధ్య క్షులు జి. నెట్టికంటయ్య సిపిఐ మండల కార్యదర్శి యు.కారుమంచి గ్రామపం చాయతీ కార్మికులు ఉచ్చురప్ప,రా మాంజనేయులు,అంజి, ఈరన్న తదిత రులు పాల్గొన్నారు

## విద్యను బలోపేతం చేయడమే లక్ష్యం గా ఉపాధ్యాయులు పనిచేయాలి . పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్



**పత్తికొండ ఫిబ్రవరి 4(అఖండ భూమి న్యూస్)** విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయల ని పత్తికొండ ఎమ్మెల్యే శ్యాం కుమార్ అ న్నారు బుధవారం పత్తికొండ పట్టణం లోని ఎంపీ యుపి సెంట్రల్ స్కూల్ ను ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్, గ్రంధా లయ జిల్లా చైర్మన్ తుగ్గలి నాగేంద్ర .జి ల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డిలు సం దర్శించారు.ముందుగా పాఠశాలల్లోని సరస్వతి విగ్రహానికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.పాఠశాలలో విద్యాబోధన,మధ్యాహ్నం భోజనం ఎలా ఉంద ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యా మ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్నిరకాల సదుపాయాలను కల్పించిందని అన్నారు. అ నంతరం నూతన సంవత్సరం సందర్భం గా ఎమ్మెల్యేకు కానుకగా వచ్చిన నోట్ పుస్తకాలు,పెన్నులు,పలకలు విద్యార్థి నీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మయ్య చౌదరి, పర్లా శ్రీనివాసులు,ముత్యాల తిరుపాలు,మం డల విద్యాశాఖఅధికారులు,ముఖ్య నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమయ్యేందుకే పల్లెనిద్ర





**శంఖవరం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటిని తక్షణమే సామరస్య పూర్వకంగా పరిష్కారమయ్యేందుకు కృషి చేసేందుకే పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు శంఖవరం మండలంలోని 5 కీలకగ్రామాలను పల్లెనిద్ర కార్యక్రమానికి ఎంపిక చేయగా, మంగళవారం శంఖవరంలోని శివాలయం సెంటర్లో అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు ఆధ్వర్యంలో పల్లెనిద్ర నిర్వహించగా, ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సిఐ సూర్య అప్పారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ బాల్య వివాహాలను ప్రోత్సాహిస్తున్నారని, వీటిని ప్రోత్సాహించడం ద్వారా ఇరు కుటుంబ సభ్యుల వారు ముద్దాయిలుగా పరిగణించబడతారన్నారు. రోడ్డుపై ప్రమాదాలు సంభవించినప్పుడు మనకెందుకులే అని వదిలివేయకుండా, బాధ్యతాయుతంగా సాటి పౌరునికి సహాయపడేలా స్థానిక ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయాలని, లేని పక్షంలో 112 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఇలా చేసిన వారిని వీరులుగా, పరిగణించి 10వేల నుండి 25వేల వరకు వారికి పారితోషికాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఏపికె ఫైళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్సై శ్రీహరిబాబు మాట్లాడుతూ విద్యార్థులపై వారి తల్లిందండ్రులు పిల్లలు చేస్తున్న స్నేహాలు, అలవాట్లపై నిఘాతో ఉండాలన్నారు. యువత ఎక్కువగా మద్యం, మత్తు పదార్థాలు, గంజాయితో వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వీటిపట్ల దూరం కావడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందన్నారు. సెల్ ఫోన్ ను సద్వినియోగం చేసుకునే కంటే, అధిక శాతం దుర్వినియోగం చేసుకుంటున్నారన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల సొమ్ములు పోగొట్టుకుని యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. బైక్ పై హెల్మెట్ వాడడం వల్ల వారితో పాటు వారి కుటుంబానికి రక్షణగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్, ఉప సర్పంచ్ చింతనీడి కుమార్, టిడిపి నేతలు బొర్రా వాసు, లచ్చబాబు, కానిస్టేబుల్ ఏసుబాబు, సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు

# వై పాలెం పాఠశాలల్లో ప్రపంచ కేన్సర్ దినోత్సవం అవగాహన కార్యక్రమాలు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని అన్ని పాఠశాలలో ప్రపంచ కేన్సర్ దినోత్సవం అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సదస్సులు చక్కగా నిర్వహించారనీ , విద్యార్థులకు కేన్సర్ పై అవగాహన ఖల్పిస్తూ పాఠశాలలో ప్రతిజ్ఞ కూడా నిర్వహించారని ఎంఈఓ ఆంజనేయులు తెలిపారు.బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని జిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఖాశిం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా యంఇఓ ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేన్సర్ అంటు వ్యాధికాదనీ ,కేన్సర్ వచ్చిన తోటివారిని చిన్నచూపు చూడరాదనీ , కేన్సర్ 3 దశలుగా కణుతులుగా శరీరంలో వృద్ది చెందుతుందనీ ప్రాధమిక దశలోనే గుర్తించి వైద్యులను సంప్రదించాలనీ తెలియచేశారు. కేన్సర్ వ్యాధి గ్రస్తులు ఆత్మస్థైర్యం కోల్పోరాదనీ, అవగాహన తో వైద్యుని సలహాలు పాటిస్తే కొంత ఎక్కువ కాలం జీవించటానికి అవకాశం వుంటుందనీ , నేటి ఆధునిక కాలంలో వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందిందనీ ఆధునిక చికిత్సలు అందుబాటులో వచ్చాయనీ వాటిని ఉపయోగించుకోవాలనీ తెలియచేస్తూ విద్యార్థులచే అవగాహన ప్రతిజ్ఞ చేయించారు.కేన్సర్ వ్యాధి లో అసాధారణ గడ్డలు , నిరంతర దగ్గు,నొప్పి , బరువు తగ్గటం వంటి లక్షణాలు సాధారణంగా వుంటాయనీ,జీవన శైలి మార్చుకొని ఆరోగ్యకర ఆహారం తీసుకోవటం తో పాటు,గుట్కా,పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. క్యాన్సర్ సర్వే లో ఆరోగ్య సిబ్బందికి అందరూ సహకరించాలని కోరారు.నేడు జరిగిన వీరభద్రాపురం, గంజివారిపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల వార్షికోత్సవం లో కూడా విద్యార్థులకు, తల్లితండ్రులకు క్యాన్సర్ పై అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు.హెచ్ఎం ఖాసీం మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే పొగాకు ఉత్పత్తులపై అవగాహన పెంచుకోవాలనీ, వాటికి బానిసలు కాకుండా వుండాలనీ పిలుపునిచ్చారు. శస్త్ర చికిత్స , కీమోథెరపీ ,రేడియేషన్, ఓమ్యునోథెరపీ చికిత్సలు అందుబాటులో వుంటాయనీ అందరికీ అవగాహన కల్పించాలనీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వీరభద్రపురం,గంజివారిపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన మరియు, గంజివారి పల్లి పాఠశాలలో హెచ్ఎం సుబ్బారెడ్డి అధ్యక్షతన ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించినట్లు యంఇఓ పి.ఆంజనేయులు తెలిపారు.ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా హాజరైన యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు వార్షికోత్సవం లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారూ అదే ఉత్సాహంతో చక్కగా చదివి పదోతరగతిలో మంచి ఫలితాలు సాధించాలనీ,జిల్లా,రాష్ట్ర స్థాయి లో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన 100 రోజుల ప్రణాళిక చక్కగా ఆచరించాలనీ , ఉపాధ్యాయుల సూచనలు,సలహాలు పాటించి పాఠశాలకు గైర్హాజరు లేకుండా హాజరు కావాలన్నారు. 10 వ తరగతి విద్యార్థులు అందరూ మంచి మార్కులతో పాస్ అయ్యి తల్లితండ్రులు తలెత్తుకునేలా చెయ్యాలని ఫెయిల్ అయ్యి తల్లితండ్రులు తలదించుకునేలా చెయ్యొద్దని ఎంఈఓ కోరారు.ఎంత ఎక్కువగా ప్రాక్టీసు చేస్తే పరీక్షల్లో అంతబాగా వ్రాయగలుగుతారనీ కనుక అందరూ మంచి ప్రాక్టీస్ చేయాలనీ పిలుపునిచ్చారు. యంఇఓ2 మల్లూ నాయక్ మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ,ప్రతీ ఒక్కరిలో పోటీ తత్వం వుండాలనీ,పోటీతత్వం ఉత్తమ ఫలితాలకు పునాది అనీ మంచి ఫలితాలతో పాఠశాలకు,మండలానికీ మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చక్కగా ప్రదర్శించారనీ అభినందించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరీక్షలంటే భయం లేకుండా వ్రాయాలనీ,చదివిన విషయాలు గుర్తుతెచ్చుంకోటానికి ప్రయత్నించాలనీ,తోటి విద్యార్థుల తో వివాదాల జోలికి వెళ్లకుండా ప్రశాంత వాతావరణం వుండేలా చూసుకోవాలనీ , ఉపాధ్యాయుల సూచనలూ సలహాలు పాటించాలనీ మేము ఎల్లప్పుడూ అందుబాటులో వుంటామనీ తెలియచేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంజివారి పల్లి ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు 100 రోజుల ప్రణాళిక ప్రకారం చదువుకోవాలనీ,టీవీలు సినిమా లతో సమయం వృధా చేయరాదనీ తెలియచేశారు. జిల్లా పరిషత్ పాఠశాల వీరభద్రాపురం,గంజివారి పల్లి పాఠశాలలో విద్యార్థుల వేషధారణలు,నాటికలు , నృత్యప్రదర్శనలూ,ఏకపాత్రాభినయాలు చక్కగా ఆకట్టుకున్నాయనీ,ఉపాధ్యాయులు చక్కని తర్ఫీదు నిచ్చారనీ ఉపాధ్యాయులను, ప్రదర్శించిన విద్యార్థులనూ యంఇఓ లు ప్రత్యేకంగా అభినందించారు.క్లస్టర్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారులను అభినందించి ,శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్తమ ఫలితాలతో మండలానికి మంచిపేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఆదిశేషు, గంజివారిపల్లి సర్పంచి సుబ్బారెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ లు ఉపాధ్యాయులు కృష్ణమూర్తి,మంత్రూనాయక్, నాగేశ్వరరావు నాయక్, లక్ష్మీ , వాణి బాయి గ్రామ పెద్దలు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 0 5 చలో పోతిరెడ్డిపాడు బహిరంగ సభకు సంపూర్ణ మద్దతు...!!

## సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు.పిక్కిలి.వెంకటేశ్వర్లు..



**నందికొట్కూరు ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 05 చేపట్టే చలో పోతిరెడ్డిపాడు రాయలసీమ లిఫ్ట్ ను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్న కార్యక్రమానికి సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్షంగా ధర్నా కార్యక్రమంలో పాల్గొంటామని సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి. వెంకటేశ్వర్లు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ దిగవంతనేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోతులపాడు హెడ్ రెగ్యులేటర్ను 11వేల క్యూసెక్కుల నుండి 44 క్యూసెక్కుల సామర్థ్యం పెంచడం జరిగిందన్నారు.అయితే గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా రాయలసీమలో త్రాగునీటి కష్టాలను శాశ్వతంగా నివారించడానికి శ్రీశైలం బ్యాక్ వాటర్ లో 800 అడుగుల నుంచి 3 టీఎంసీ నీటిని త్రాగడానికి వాడుకునేందుకు అవకాశం తెచ్చారన్నారు.ఆలిప్టును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కుమార్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి రాయలసీమ ప్రజలకు నీరు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కుమార్ రెడ్డి సాక్షాత్తు అసెంబ్లీలో నేనే రాయలసీమ లిఫ్టను ఆపానని మాట్లాడడం జరిగింది అన్నారు.కనీసం మన ముఖ్యమంత్రి దానిని ఖండించిన దాఖలాలు లేవన్నారు.ప్రతిపక్ష పార్టీగా రాయలసీమ లెఫ్ట్ ను పూర్తి చేసి రాయలసీమ ప్రజలకు త్రాగు సాగునీటి సమస్యను పరిష్కరించాలని చలో పోతిరెడ్డిపాడు పిలుపు ఇస్తే ఈరోజు పోలీసుల ద్వారా పర్మిషన్ లేకుండా కోర్టు ద్వారా తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.నిజంగా తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.రైతులకోసం ధర్నా చేసేటప్పుడు పర్మిషన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.అంటే ముఖ్యమంత్రి డొల్లతనం బయటపడుతుందని రాయలసీమ ద్రోహిగా చంద్రబాబు నాయుడు చరిత్రలో మిగిలిపోతారనీ అన్నారు.అందువల్ల ఇప్పటికైనా రాయలసీమ లెఫ్ట్ పూర్తి చేసి రాయలసీమ ప్రజలకు త్రాగు సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేకపోతే రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

# పాటి, బొగంపల్లి రోడ్డు మంజూరు చేయాలని కలెక్టర్ కి వినతి.

## స్పందించిన కలెక్టర్, గ్రామాన్ని సందర్శించి, సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామీ.



**నేన్నెల ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** నెన్నెల మండల కేంద్రం లోని కోణంపేట గ్రామం ఆమ్లెట్ పాటి 120 జెనాభా, మన్నెగూడెం ఆమ్లెట్ బొగంపల్లి 140 జెనాభా కలిగిన గిరిజన వాడలు, కోణంపేట ప్రాథమిక పాఠశాలనుండీ పాటి ఒక కిలోమీటర్ 2చిన్న ఒర్రెలు, అదనంగా బొగంపల్లి ఒక కిలోమీటర్లు గిరిజన కోలామ్స్ ప్రజలు నివసిస్తారు. ఈ వాడలకు వెళ్ళాలి అంటే నాలుగు చిన్న చిన్న వాగులు దాటి ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం బొగంపల్లి నుండీ ప్రాణహిత కాలువ నిలగిరి తోట వరకు 1కి మీ. రోడ్డు మంజూరు అయ్యి బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయి. మరో రెండు బ్రిడ్జిలు నిర్మిస్తే ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని గ్రామస్థులు వేడుకుంటున్నారు. అయితే మరో కిలోమీటర్ రోడ్డు కు అనుమతులు లేవని అధికారులు తెలుపుతున్నారు మిగిలిన కిలోమీటర్ ప్రధాన రోడ్డు బొగంపల్లి కి, పాటి వాడకు సీసీ రోడ్డు,సీఎం గిరివికాస క్రింద ఏర్పాటు చేసిన బోర్లకు విద్యుత్ సౌకర్యం, గిరిజనులకు పోడు పట్టాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి పలు సమస్యలపై తక్షణమే ఎంక్వయిరీ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అదేశించారు. ఆ తరువాత కలెక్టర్ స్వయంగా వచ్చి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో కొలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్.పి.టి సి సభ్యులు కొడిపే శంకర్, మన్నెగూడెం సర్పంచ్ బానోత్ మధుకర్, మాజీ సర్పంచ్ బాపు, మాజీ ఉప సర్పంచ్ మధునయ్య,వార్డ్ సభ్యులు మారయ్య యువకులు సురేష్, భీమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 50వ డివిజన్‌లో సీపీఐ అభ్యర్థి దాసరి శ్రీనివాస్ ప్రచారంలో దూసుకెళ్తూ గెలుపుపై ధీమా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 50వ డివిజన్ నుంచి సీపీఐ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాసరి శ్రీనివాస్ ప్రచారంలో దూసుకెళు_న్నారు.ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందనతో పాటు సంపూర్ణ మద్దతు తనకు లభిస్తున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రజల ఆశీస్సులు,పార్టీ శ్రేణుల సహకారం తన విజయానికి బలంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే సీపీఐ పార్టీ నాయకత్వం మన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎస్.కె షాబీర్ పాషా.. ఆశీస్సులు ఎప్పటికీ తనకు ఉన్నాయని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని,గెలుపు అనంతరం డివిజన్ అభివృద్ధికి అంకితమై పనిచేస్తానని దాసరి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.ఈ ఎన్నికల్లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఆ మార్పుకు సీపీఐనే సరైన ప్రత్యామ్నాయమని ఆయన స్పష్టం చేశారు.

# గోకవరం విరిగేషన్ కాలువ కబ్జాలు చేసి బ్రిడ్జిలు నిర్మిస్తున్న యాజమాన్యం నీ హెచ్చరించిన తుమ్మలపల్లి



**గోకవరం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఇటీవల రైతు వారి కాలువ కబ్జాకి గురైె కళ్యాణ మండపం బ్రిడ్జి నిర్వహిస్తున్న వారిని వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు ఆపాలని తుమ్మలపల్లి రమేష్ ఆదేశాలు ఇచ్చారు జనసేన నాయకులు కి ఈరోజు జనసేన నాయకులతో కలిసి ఆ బ్రిడ్జి నిర్మిస్తున్న ప్రదేశం వద్దకు వెళ్లి సందర్శించి ఇక్కడ కబ్జా గురైందని అక్కడ నాయకులు ఆయనకి వివరంగా చెప్పి దీనిని వెంటనే తీయించే బాధ్యత నాదని తుమ్మలపల్లి రమేష్ అన్నారు

# కామ్రేడ్ అయ్యన్న జీవితం ఆదర్శనీ యం. పి. రామచంద్రయ్య.

## కామ్రేడ్ అయ్యన్న స్థూపానికి నివాళు లర్పిస్తున్న సిపిఐ నాయకులు.

**పత్తికొండ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** కామ్రేడ్ అయ్యన్న జీవితం ఆద ర్శనీయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ స భ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. బుధవారం మండలంలోని పందికోనలో కామ్రేడ్ అయ్యన్న 11వ వర్ధంతి వేడుక లు చిన్నముని అధ్యక్షతన ఘనంగా ని ర్వహించారు.హంద్రీనీవా ప్రధాన కాలు వ ఒడ్డున ఉన్న అయ్యన్న స్థూపానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భం గా రామచంద్రయ్య మాట్లాడుతూ కా మ్రేడ్ అయ్యన్న విద్యార్థి దశనుండే ఏఐ ఎస్ఎఫ్ ఉద్యమాలవైపు ఆకర్షితులై క ళాశాల కమిటీకి జరిగిన ఎన్నికలలో వి జయం సాధించారని తెలిపారు.కామ్రేడ్ అయ్యన్న సిపిఐ మండల కార్యదర్శిగా, ఎంపీటీసీగా అనేక సేవలందించారని, పందికోన గ్రామ అభివృద్ధి కోసం అయ్య న్న చేసిన ఉద్యమాలు మరువలేనివని కొనియాడారు.పార్టీ శ్రేణులు అయ్యన్న ఆశయ సాధనకు ఉద్యమాలు చేపట్టాల ని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రా జా సాహెబ్, మండల కార్యదర్శి యు. కారుమంచి,పట్టణ కార్యదర్శి రామాం జనేయులు,వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు,సిపిఐ జిల్లా సమితి స భ్యులు గురుదాస్,కారన్న,గిడ్డయ్య గౌ డ్, మండల సహాయ కార్యదర్శి జోహార పురం కాశి,రంగన్న,సిద్దలింగప్ప,పంది కోన,కొత్తపల్లి శాఖ కార్యదర్శులు రవికు మార్, హనుమంతు,గ్రామనాయకులు పెద్దముని,నరసింహులు,హనుమయ్య, ఉరుకుంద,రంగయ్య,ఆటో ఖాసిం,రం గస్వామి,అయ్యన్న కుటుంబ సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది.ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# పేట పాత కలప వ్యాపారస్తులకు ఊరట : ఆర్టీసీ స్థల పరిశీలన



**చిలకలూరిపేట ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** స్థానిక బస్టాండ్ వెనుక భాగంలో రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటున్న పాత కలప వ్యాపారస్తుల సమస్యలపై స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సానుకూలంగా స్పందించారు. వ్యాపారస్తుల విన్నపం మేరకు, వారికి బస్టాండ్ లోపలి ప్రాంగణంలో షాపులు నిర్మించి అద్దెకు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరారు.

**క్షేత్రస్థాయిలో అధికారుల పర్యటన**

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనల మేరకు, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈ డి) నాగేంద్ర ప్రసాద్, జోనల్ ఛైర్మన్ సురేష్ రెడ్డి మరియు ఇతర అధికారులు బుధవారం బస్టాండ్ వెనుక వైపు ఉన్న రోడ్డు మార్గాన్ని, ఆర్టీసీ ఖాళీ స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బస్టాండ్ గోడకు అనుకోని రోడ్డు పక్కన ఉన్న పాత కలప కొట్లను పరిశీలించి, వాటిని బస్టాండ్ లోపలికి తరలించే సాధ్యాసాధ్యాలపై చర్చించారు.వ్యాపారస్తులకు అనుకూలంగా షాపుల నిర్మాణం చేపట్టి, అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. వ్యాపారస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రత్తిపాటి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, ఆర్టీసీ డీపీటీఓ అజిత్ కుమార్, డీఎం వేణు పాల్గొన్నారు. వీరితో పాటు టీఎన్టీయూసీ నేత కంచర్ల శ్రీనివాసరావు,బీజేపీ నాయకులు మల్లెల శివ నాగేశ్వరరావు, పూర్ణచంద్రరావు, గట్ట హేమ్ కుమార్, నెల్లూరు ఈశ్వర్, చంద్ర,ఆర్టీసీ డిపో సెక్రటరీలు మరియు స్థానిక వ్యాపారస్తులు పాల్గొన్నారు.వ్యాపారస్తుల జీవనోపాధి దెబ్బతినకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక వ్యాపార వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# కన్నెస్వామి ఇంట్లో అయ్యప్ప పడి పూజ కార్యక్రమం



**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలో అయ్యప్ప మాల ధరించిన పృథ్వీక కన్నెస్వామి ఇంట్లో ఘనంగా పడి పూజ కార్యక్రమం నిర్వహించారు, అర్చకులు ప్రహ్లాద శర్మ ఆధ్వర్యంలో పృథ్వీక వారి తల్లిదండ్రులు నాగరాజు దంపతులు భక్తి శ్రద్దలతో మణికంఠడికి పూజలు చెసి,అనంతరం అయ్యప్ప, శివ స్వామి మాలదరులకు బిక్షను ఏర్పాటు చేశారు.

# నవనాసి విష్ణు సోదరి రజోత్సవాల వేడుకలు ఘనంగా

## ముఖ్య అతిథులుగా జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్



**గోకవరం ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం రంపారం పాలెం గ్రామ జనసేన పార్టీ నాయకుడు నవనాసి విష్ణు సోదరి రజోత్సవాల వేడుకలు గుమ్మలదొడ్డి గ్రామంలో మయూరి కళ్యాణం మండపంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, తెలుగుదేశం పార్టీ సూరంపాలెం రిజర్వాయర్ చైర్మన్ ఉంగరాల రాము, జనసేన నాయకులు, పాల్గొని వధువుని అక్షంతలతో ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 05-02-2026

# స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తే ఏదైనా సాధించవచ్చు... ఆకాశమే హద్దు -

అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ,ఐఏఎస్. వేల్పుల విజేత.





**హైదరాబాద్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం ఖమ్మం ఐడి ఓసీ కలెక్టరేట్‌లో స్త్రీ, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత నేతృత్వంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ హాజరై బాలికల హక్కులు, రక్షణ, సాధికారతపై అద్భుతమైన సందేశాన్ని ప్రసంగించారు. చిల్డ్రన్స్ హోమ్ -- బాలల సదనం నుంచి వచ్చిన చిన్నారులు వెల్‌కమ్ డాన్స్‌తో ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కే.జీ.బీ.వి విద్యార్థినులు "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" అంశంపై ప్రదర్శించిన అవగాహన స్కిట్ అందరినీ ఆకట్టుకుని, ఆలోచింపజేసింది. అంగన్‌వాడీ చిన్నారులు నిర్వహించిన వెల్ బేబీ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాటలు, ఆటలు,జిల్లాలు, రాష్ట్రాల పేర్లు,అధికారుల పేర్లు చెప్పుతూ తమ ప్రతిభను ప్రదర్శించిన విధానం అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ముఖ్యంగా వారి జ్ఞాపకశక్తి అదనపు కలెక్టర్ శ్రీజ మేడంను విశేషంగా ఆకర్షించింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ, ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని. తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే అమ్మాయి--అబ్బాయి అనే తేడా లేకుండా సమాన విలువలు, నైపుణ్యాలు నేర్పాలన్నారు.బాల్యదశ నుంచే ధైర్యంగా, బాధ్యతగా జీవితం ఎదుర్కొనేలా మార్గనిర్దేశం చేయాలన్నారు. జిల్లాలో చిన్నారి ప్రోగ్రామ్ ద్వారా బాలికల రక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు.జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ, "బేటీ బచావో -- బేటీ పడావో కేవలం నినాదం కాదు. ఆడపిల్లలను కాపాడుతూ, చదివించి, ఉన్నత స్థాయికి చేర్చడమే మా లక్ష్యం. మా శాఖ ద్వారా ప్రతి బాలికకు భద్రత, రక్షణ, మద్దతు అందిస్తూ వారి లక్ష్య సాధనకు భరోసాగా నిలుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థినులు ఉత్తేజభరితమైన ప్రసంగాలు చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థినుల నృత్యాలు, పాటలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. నిరుపేద కుటుంబానికి చెందిన, తండ్రి లేకుండా తల్లితో కలిసి కష్టాల్లో చదువుతూ ప్రతిభ కనబరుస్తున్న ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని కే. ఐశ్వర్యకు రూ.10 వేల ప్రోత్సాహక చెక్కును అదనపు కలెక్టర్ శ్రీజ చేతుల మీదుగా అందజేశారు.ఖమ్మం జిల్లా కేజీబీవీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులకు చదువు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు, సీడీపీఓలను జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత సన్మానించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ గుంటుపల్లి భారతీ రాణి, సభ్యులు లక్ష్మణ్ , అన్ని ప్రాజెక్టుల సీడీపీఓలు బాల త్రిపుర సుందరి, మెహరున్నీసా, దయామణి, కవిత,కమల ప్రియా, వీరభద్రమ్మ, శారదశాంతి, రత్నకుమారి, నవ్యశ్రీ, వివిధ ప్రాజెక్టు ల సూపర్వైజర్లు, జీసీడీసీ రూబీ,డీసీపీఓ విష్ణువందన. సఖి, డీ.వీ యాక్ట్, బాలల సదనం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, పోషణ అభియాన్, మహిళా శక్తి కేంద్రం కోఆర్డినేటర్ సమీన్, ఇతర అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల నుంచి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాట తప్పను - చెప్పింది చేస్తా

-వినయ్ రెడ్డి సహకారంతో నీటి సమస్యను- వార్డు సమస్యలను పరిష్కరిస్తా..

-29వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుమల..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 29వ వార్డులోని సమస్యలు తెలుసు కాబట్టి పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుమల చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని 29వ వార్డులో బుధవారం కమలా నెహ్రూ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుమల ఇంటింటి ప్రచారం చేశారు. కాలనీలోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని తెలిపారు. ఇతర పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. తాను విజయం సాధిస్తే కాలనీలోని సమస్యలన్నింటినీ పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేస్తానన్నారు. వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేస్తానని చెప్పారు. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించడం ద్వారా వార్డు అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుమల మహిళలతో కలిసి ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం చేశారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ బీఫామ్ ఇచ్చిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిత్తిరి బిటి రోడ్ల నిర్మాణం



-అధికారులు రారు - చూడరు..?

-సూపర్ వైజర్ లే పనుల పర్యవేక్షణ..?

-పట్టించుకోని పంచాయతీరాజ్ అధికారులు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని పదవ వార్డులో నిజాంసాగర్ కాల్వ పక్కన నిర్మించిన బీటీ రోడ్డు నాణ్యత లేక అస్తవ్యస్తంగా ఉంది. ఆర్మూర్ పట్టణంలో బీటీ రోడ్ల నిర్మాణానికి టియుఎఫ్ ఐడిసి కింద నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో వార్డులలో కాంట్రాక్టర్ బిటి రోడ్ల నిర్మాణం చేపట్టారు. బీటీ రోడ్లను నిబంధనల మేరకు నిర్మించడం లేదని, ఇవి బిటి రోడ్డు లా లేక బిత్తిరి రోడ్డు లా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ఆయా వార్డులలో బీటీ రోడ్డు పనులు జరిగేటప్పుడు పనులను పర్యవేక్షించే పంచాయతీరాజ్ అధికారులు దగ్గరుండి నాణ్యత ప్రకారం పనులు జరిగేలా చూడాలి. దురదృష్టం ఏమంటే అధికారులు దగ్గరుండి చేయించాల్సిన పనులను కాంట్రాక్టర్ కు సంబంధించిన సూపర్ వైజర్ పనులు చూస్తున్నారు. వాస్తవానికి నిబంధన ప్రకారం పంచాయతీరాజ్ ఏఈ దగ్గరుండి బీటీ వేసేటప్పుడు ఏ మేరకు పనులు జరుగుతున్నాయో చూడాలి. బీటీ రోడ్డు ఏవిధంగా వేస్తున్నారో దగ్గరుండి పర్యవేక్షించాలి. మొదటి విడత, రెండవ విడత బీటీ సైతం చక్కగా వచ్చే విధంగా చూడాలి. అయితే పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణ లోపంతో బీటీ రోడ్డు మధ్యలో చిన్నచిన్న గ్యాప్ లు వచ్చి అస్తవ్యస్తంగా వేస్తున్నారు. బీటి రోడ్డు నాణ్యతగా వేయడం లేదని ఆయా కాలనీవాసులు బహిరంగంగా చెబుతున్నారు. కాలనీలలో వేసే రోడ్డు కొన్నిచోట్ల తక్కువ, మరికొన్ని చోట్ల ఎక్కువ మోతాదులో వేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకుంటున్నారు. వీటిని పర్యవేక్షించవలసిన పంచాయతీరాజ్ ఏఈ, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పట్టణంలో వేసిన బీటి రోడ్ల నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ తోనే 6వ వార్డు అభివృద్ధి

-మీ సేవకురాలిగా పనులు చేస్తా..

-పెర్కిట్ గ్రామస్తురాలినికాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మమత గంగూలీ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కాంగ్రెస్ పార్టీతోనే వార్డులలో అభివృద్ధి జరుగుతుంది కాబట్టి వార్డు ప్రజలు చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మమత గంగాధర్ గౌడ్ (గంగులీ) చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని కొటార్మూర్ లో 6వ వార్డులో మమత గంగూలీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నేరుగా మహిళలను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను గురించి వివరించారు. గతంలో ఉన్న ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. స్థానికంగా ఉంటూ వార్డు ప్రజలతో మమేకమై ఉండే తమను చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వార్డులు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని చెప్పారు. అభ్యర్థి మమత వెంట మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలను అందజేశారు.

## అభివృద్ధి చేశాము - ఓటు వేయండి

-36వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి బారడ్ గంగామణి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం 36వ వార్డ్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి బారడ్ గంగామణి చెప్పారు. ఆర్మూర్ లోని 36వ వార్డులో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి గంగామణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా వార్డులో అందరికీ అందుబాటులో ఉండి పనులు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో తనను ఓట్లు వేసి గెలిపిస్తే సేవకురాలిగా పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు చూసి ఓట్లు వేయాలని కోరారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నందున వార్డులోని ఓటర్లు తనను గెలిపించాలన్నారు. బిజెపి, బీఆర్ఎస్ అభ్యర్థులు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని ఆమె ఇంటింటికి తిరిగి ఓటర్లను కోరారు. ఈ ఇంటింటి ప్రచారంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తా - ఆశీర్వదించండి

-చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి..

-16వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోచ్కర్ కోలు సవిత గంగా మోహన్ (చక్రు)..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, తనను గెలిపిస్తే వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోచ్ కర్ కోలు సవిత చక్రు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని రామ్ నగర్ లో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి సవిత చక్రు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, డ్వాక్రా మహిళలకు రుణాలను అందజేస్తున్నట్లు వివరించారు. స్థానికంగా ఉంటున్న తనకు వార్డులోని సమస్యలు తెలుసు కాబట్టి పరిష్కరిస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఓటర్లకు నేరుగా కలిసి చెప్పారు. సవిత చక్రు ఇంటింటి ప్రచారంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల సంరక్షక్ భవనాన్ని క్షేత్ర పర్యటనలో సౌత్ క్యాంపస్ విశ్వవిద్యాలయం విద్యార్థులు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** క్షేత్ర పర్యటనలో భాగంగా సౌత్ క్యాంపస్ తెలంగాణ విశ్వవిద్యాలయం మొదటి సంవత్సరం సోషల్ వర్క్ విద్యార్థులు బాల సంరక్షక్ భవనాన్ని బుధవారం విద్యార్థులు సందర్శించడం జరిగింది. ఇందులో వారు బాల్య వివాహ చట్టం 2006 , దత్తత, పి ఓ సి ఎస్ ఓ చట్టం 2012, బాల కార్మికుల, అనాధల కోసం వీరు చేసే కార్యక్రమాలు అక్కడి బిసిపిఓ అధికారి శ్రవంతి వివరించారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రమాదేవి పాల్గొన్నారు.

## ఆదివాసీ ఆణిముత్యంకు కాంగ్రెస్ పార్టీ ఘన సన్మానం

- కష్టాల కడలిలో కూడా లక్ష్యాన్ని చేరాడు....

- మారుమూల నుండి జాతీయ స్థాయికి...



**అశ్వాపురం, ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో మారుమూల గ్రామమైన మామిళ్ళవాయి గ్రామ నుండి క్రీడా పోటీలో జాతీయ స్థాయి(రెజ్లింగ్) కి చేరటం మన మండలానికి గర్వకారణం,ఎన్నో కష్టాలను ఎదుర్కొని బీదరికాన్ని అనుభవించి,ఎంతో కఠోర శిక్షణతో ఈ స్థాయికి చేరుకున్న నవీన్ పలువురి క్రీడాకారులకు ఆదర్శం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన నవీన్ సొంత గ్రామంలో ఆయన స్వగృహంలో మండల కాంగ్రెస్ పార్టీ తరుపున క్రీడాకారుడికి శాలువాతో సత్కరించి సన్మానం చేసి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మచ్చ నరసింహారావు,ఎట్టి నరేష్,సబ్కా పిచ్చయ్య,కుంజ జాను,ఉప సర్పంచ్ హర్ష నాయక్,తూము పెద్ద రాఘవులు,బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ,చెంచాల రాము,పద్దం నరసింహారావు,అంకుశ వాలి,శశికాంత్,తెల్లం నాగరాజు,కొండ్రు నాగేశ్వరావు,ఇరుప వెంకటేశ్వర్లు,తెల్లం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాటరింగ్ కార్మికునికి న్యాయం చేసిన సీనియర్ కార్మికనాయకులు రవి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడమేస్త్రి నగర్ గాజులరామారం నివాసి విట్టల్ అనే కార్మికుడు క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ దగ్గర గత కొన్ని నెలలుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో విట్టల్ కి రావలసిన 30000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ నిర్లక్ష్యం వహిస్తూ ఇవ్వాల్సిన 30000/- వేల రూపాయలు ఇవ్వకుండా ఏదో ఒకటి చెప్పి తిరిగి పంపించేవాడు. వచ్చే జీతం డబ్బులు రాకపోయేసరికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని రెస్టారెంట్లలో పనిచేసే క్యాటరింగ్ మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి జరిగిన అన్యాయం వివరించి చెప్పాడు. స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన క్యాటరింగ్ యజమాని దేవేందర్ దగ్గరికి వెళ్లి అతనికి రావాల్సిన మొత్తం 30000/- వేల రూపాయలు వెంటనే మాట్లాడి, విట్టల్ కు ఇప్పించారు. ఈ సందర్భంగా విట్టల్ మాట్లాడుతూ... నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

-మీలో ఒకరీగా ఉంటూ పనులు చేస్తా..

-15వ వార్డు బిజెపి అభ్యర్థి సుంకరి ఈశ్వరి రంగన్న..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి అభ్యర్థి సుంకరి ఈశ్వరి రంగన్న చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని రాంనగర్ లో బుధవారం మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సహాయ సహకారాలతో వార్డులోని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. తాను ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి పరిష్కారానికి ముందుంటానని తెలిపారు. మీలో ఒకరిగా ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తనను గెలిపించుకుంటే ఐదేళ్లు మీతో ఉంటూ పనులు చేస్తానన్నారు. 15వ వార్డులో ఇంటింటికి మహిళలతో కలిసి వెళ్లి బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## మీలో ఒకడిగా ఉంటా - సైనికుడిలా పనిచేస్తా

-కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..

-24వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మట్టెల శ్రావణ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, వార్డు ప్రజలలో ఒకడిగా ఉంటూ నిరంతరం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మట్టెల శ్రావణ్ చెప్పారు. ఆర్మూర్ పట్టణం మామిడిపల్లి లోని 24వ వార్డు లో బుధవారం మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ గతంలో 10 సంవత్సరాలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. తాను ఈ వార్డ్ కు చెందిన అభ్యర్థిని కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మీలో ఒకరీగా ఉంటూ సైనికుడిలా పనిచేస్తానని, పింఛన్లు, సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. తనను ఓట్లు వేసి గెలిపిస్తే ప్రస్తుతం ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మహిళలతో కలిసి వార్డ్ లోని ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బలపరచండి

-అందుబాటులో ఉంటా పనులు చేస్తా..

-18వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సంగీత ఖాందేశ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి వార్డు ప్రతి సమస్యను పరిష్కరిస్తానని 18వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సంగీత ఖాన్దేశ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి సంగీత ఖాన్దేశ్ ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. జర్నలిస్టు కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ తోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి ఓటరు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి చేతు గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. కాలనీలోని సమస్యలను తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి సహాయ సహకారాలతో పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందన్నారు. గతంలో రెండవవాడు లో అభివృద్ధి పనులు చేసినట్లుగా తనను గెలిపిస్తే 18 వ వార్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళలతో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేసి ప్రచారం నిర్వహించారు.

## అభివృద్ధిని గెలిపించండి



-గంటలో పార్టీ మారిన వారిని నమ్మకండి.

-14వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోను సైఫ్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి: 04 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి సోను సైఫ్ బుధవారం అన్నారు. యువకులతో కలిసి పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీలో ఉన్న వారిని కలిసి అందరిని కలిసి చేతు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గతంలో కౌన్సిలర్ గా గెలిచిన అభ్యర్థి ఎన్నిక కాగానే గంటవ్యవదిలోనే పార్టీ మారి ద్రోహం చేశారన్నారు. దానివల్ల వార్డులో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. తాను కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకుల అండదండలతో వార్డులో బీటీ రోడ్లు మురికి కాల్వ పనులతో పాటు మిగతా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇతర అభ్యర్థులు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసపోకుండా చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

## నన్ను గెలిపిస్తే ఆదర్శ వార్డ్ గా తీర్చి దిద్దుత:ఆకుల లలిత కాంగ్రెస్ అభ్యర్థి

**బెల్లంపల్లి ఫిబ్రవరి 04 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ పురపాలక ఎన్నికల్లో భాగంగా బుధవారం 22వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల లలిత కుప్పుస్వామి దంపతులు కాంగ్రెస్ నాయకులు ఇల్లిళ్ళు తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచారానికి వార్డ్ ప్రజలు మంచి ఆదరణ చూపించారు.ఈ సందర్భంగా అభ్యర్థి ఆకుల లలిత మాట్లాడుతూ... నన్ను అధిక మెజార్టీతో ఆమె కోరారు. నన్ను గెలిపిస్తే బెల్లంపల్లిలోని 34 వార్డ్ లల్లో కళ్ళ మన 22వ వార్డును అన్ని వార్డులల్లో ఆదర్శ వార్డ్ గా తీర్చి దిద్దుతానని అన్నారు.ఈ ప్రచారకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## ముఖ్యమంత్రి కప్ రెండో విడత పోటీల స్థలాన్ని పరిశీలించిన అధికారులు....



**ఆలేరు ఫిబ్రవరి 4. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి కప్ రెండో విడత ఆలేరు నియోజకవర్గం ఫిబ్రవరి 5 నుండి 6 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కోరంపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ చైర్మన్, ఆలేరు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, కన్వీనర్, ఆలేరు మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మీలు చెప్పారు. ఐదున కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను బాలబాలికలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. 6న అథ్లెటిక్స్ క్యారం, హ్యాండ్ బాల్, యోగ తదితర అంశాలలో పోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆలేరు నియోజకవర్గంలోని 8 మండలాలు, 2 మున్సిపాలిటీలకు చెందిన క్రీడాకారులు ఈ క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేశామని అన్నారు. క్రీడలలో విజయం సాధించిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మదని జోసెఫ్, కొరటికంటి వినోద్ కుమార్, తునికి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే ఆదర్శ వార్డ్ గా తీర్చి దిద్దుత:ఆకుల లలిత కాంగ్రెస్ అభ్యర్థి



**బెల్లంపల్లి ఫిబ్రవరి 04(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ పురపాలక ఎన్నికల్లో భాగంగా బుధవారం 22వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల లలిత కుప్పుస్వామి దంపతులు కాంగ్రెస్ నాయకులు ఇల్లిళ్ళు తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచారానికి వార్డ్ ప్రజలు మంచి ఆదరణ చూపించారు.ఈ సందర్భంగా అభ్యర్థి ఆకుల లలిత మాట్లాడుతూ... మొదటగా మాకు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇప్పించి మమ్మలను బలపరిచిన మా వెంట ఉండి మాకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న కాంగ్రెస్ నాయకుడు మునిమంద రమేష్,కు అలాగే ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ధన్యవాదాలు తెలిపారు.అలాగే నన్ను అధిక మెజార్టీతో నన్ను గెలిపిస్తే బెల్లంపల్లిలోని 34 వార్డ్ లల్లో కళ్ళ మన 22వ వార్డును అన్ని వార్డులల్లో ఆదర్శ వార్డ్ గా తీర్చి దిద్దుతానని ఆమె అన్నారు.ఈ ప్రచారకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

